రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త



# మన ఊరు-మన బడి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

-ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ నిఖిల సమీక్షా



**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :**
మన ఊరు -మన బడి కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను వేగవంతం చేసి డిసెంబర్ 15నాటికి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ నిఖిల సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో మన ఊరు-మన బడి పనుల పురోగతిపై ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ...జిల్లాలో మొదటి విడతగా మంజూరైన 37 పాఠశాలల్లో ఎన్ఆర్ఇజీఎస్ క్రింద చేపట్టిన ప్రహరి గోడలు, కిచెన్ షెడ్లు, మరుగుదొడ్ల నిర్మాణాలతో పాటు ఇతర పనులన్ని పూర్తిచేసి పాఠశాలలకు కలరింగ్ పనులు చేపట్టి అందంగా తీర్చిదిద్దాలన్నారు. మిగిలి ఉన్న పనులకు అవసరమైన నిధులు అందుబాటులో ఉన్నాయని, పరిపాలనాపరమైన అనుమతులు, గ్రౌండింగ్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు. పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు ఇఇలు, డిఈలు క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించాలని అన్నారు. డిసెంబర్15 నాటికి అన్ని హంగులతో పాఠశాలలను సుందరీకరించి ప్రారంభోత్సవాలకు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా రెవెన్యూ అధికారి అశోక్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకాదేవి, డిఆర్డిఓ కృష్ణన్, పంచాయతీరాజ్, ఆర్అండ్బి ఇరిగేషన్ , టిఎస్ఈడబ్ల్యు ఐడిసి శాఖల ఇఇలు, డిఈలు , ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

## పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారులు



పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

**తలకొండపల్లి నవంబర్30, ప్రభాతవార్త :** తలకొండపల్లి మండల పరిధిలోని మెదక్‌పల్లి గ్రామానికి చెందిన అల్వాల పెంటమ్మ, శానమోని కృష్ణ, దరువుల లక్ష్మయ్యల వేరుశనగ , వరి పంటలను వ్యవసాయాధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు వేరు శనగ వేసిన ప్రతి రైతు 40 నుంచి 45 రోజుల పంటకు ఎకరాకు 200 కేజీల జిప్సం వేసుకోవాలి, జిప్సం వాడటం వలన అధిక దిగుబడి పొందవచ్చుని సలహాలు , సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి రాజు, మెదక్‌పల్లి గ్రామ రైతుబంధు కో ఆర్డినేటర్ సత్యనారాయణ గౌడ్, వెంకటరెడ్డి, విష్ణు గౌడ్, రైతులు , తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కెటిఆర్‌ను కలుసుకున్న గోలి



మంత్రి కెటిఆర్‌తో కరచాలనం చేస్తున్న టిఆర్ఎస్ పార్టీ నేత గోలి శ్రీనివాస్‌రెడ్డి

**ఆమనగల్లు, నవంబర్30, ప్రభాతవార్త:**
కల్వకుర్తి నియోజకవర్గ అధికార పార్టీ సీనియర్ నేత, రాష్ట్ర నాయకులు గోలి శ్రీనివాస్‌రెడ్డి బుధవారం రాష్ట్ర ఐటీ, మున్సిపాలిటీశాఖ మంత్రి కెటిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఎల్‌బినగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డితో కలిసి గోలి శ్రీనివాస్‌రెడ్డి మంత్రి ఛాంబర్‌లో కలుసుకున్నారు. మంత్రి కెటిఆర్ నియోజకవర్గ పార్టీ స్థితిగతులను అడిగి తెలుసుకున్నట్లు గోలి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పథకాలను అర్హులకు అందేలా కృషి చేయాలని మంత్రి సూచించినట్లు గోలి పేర్కొన్నారు.

# పేదల భూములకు విముక్తి కల్పించాల్సిందే

- కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు చల్లా నర్సింహా రెడ్డి
- మహేశ్వరంలో ధరణి పోర్టల్ రద్దు కోసం నిరసనలు, ర్యాలీ నిర్వహించిన కాంగ్రెస్
- షాద్‌నగర్ కాంగ్రెస్ శ్రేణులు రైతుల పక్షాన నిరసన కార్యక్రమాలు
- కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్



ధర్నాలో ప్రసంగిస్తున్న కాంగ్రెస్ నాయకుడు.



షాద్‌నగర్ ముఖ్యకూడలిలో ధర్నా చేస్తున్న వీర్లపల్లి శంకర్, తదితరులు.

**మహేశ్వరం, నవంబర్ 30, (ప్రభాతవార్త) :**
ధరణి పోర్టల్ నిషేధిత జాబితాలో చేర్చిన పేదల భూములకు విముక్తి కల్పించాలని, ధరణి పోర్టల్‌ను పూర్తిగా రద్దు చేసే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు చల్లా నర్సింహ్మారెడ్డి తెలిపారు. బుధవారం టీపీసీసీ పిలుపు మేరకు మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఈశ్వర్‌ముదిరాజ్ అద్యక్షతన ధరణి రద్దు కోసం ధర్నా నిర్వహించిన అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా చల్లా నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ... కేసీఆర్ ప్రభుత్వం తీసుకొచ్చిన ధరణి పోర్టల్ వల్ల పేదలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వాలు గతంలో పేదలకు ఇచ్చిన భూములు నిషేదిత జాబితాలో చేర్చి భూములు గుంజుకోవడానికి కుట్రలు చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో 8 వందల మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడితే వారి కుటుంబాలను పరామర్శించడానికి కూడా కేసీఆర్ కుటుంబానికి తీరిక లేదని విమర్శించారు. తెలంగాణలో నిరుపేద రైతులకు జరుగుతున్న మోసాన్ని ఎండగట్టారు. రాష్ట్రంలో రాబంధుల పాలన సాగుతుందని, దళిత బంధు పథకం టీఆరనఎస్ నాయకుల కుటుంబాలకే చెందుతున్నాయని అన్నారు. నిరుద్యోగ భృతి లేదు, పోటీ పరీక్షల పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తున్నారని, వ్యవసాయ పరికరాలకు సబ్సిడీ ఇవ్వడం లేదు. రైతు రుణమాఫీ లేదు, పావలా వడ్డీ రుణాలు లేవు, అభయ హస్తం లేదు, మిగులు బడ్జెట్ కలిగిన తెలంగాణను కేసీఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బడంగ్‌పేట్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహ్మారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, కాకి ఈశ్వర్, కృష్ణానాయక్, రాణాప్రతాప్‌రెడ్డి, ఢిల్లీ శ్రీదర్, గోపాల్‌రెడ్డి, దశరథనాయక్, జె.శశికాంత్, ఎ.యాదయ్య, వినోద్‌చారి, జంపన్నయాదవ్, బంగారు బాబు, ఇ.ప్రవీణ్, నర్సింహా, బాల్‌రాజ్, పున్నగణేష్ పాల్గొన్నారు.

### షాద్‌నగర్ మండలంలో

**షాద్‌నగర్, నవంబర్ 30, (ప్రభాతవార్త) :** అధికార టీఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన ధరణి పోర్టల్ ద్వార రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, ఈ ధరణి పోర్టల్‌ను వెంటనే రద్దు చేయకపోతే టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తామని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ హెచ్చరించారు. బుధవారం రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు రైతుల పక్షాన షాద్‌నగర్ ముఖ్యకూడలిలో వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో ధర్నా, నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం స్థానిక ఆర్డీఓ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లి ఆర్డీఓ రాజేశ్వరికి తమ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ... గత ఎన్నికలల్లో రైతు రుణ మాఫీ చేస్తామని చెప్పి గెలిచాక చేతులు దుపుకున్నారని ఆయన విమర్శించారు. ధరణి పోర్టల్ రద్దు చేయకపోతే టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని కూకటివేళ్లతో పెకిలిస్తామని ఆయన హెచ్చరించారు. పోడు భూములకు పట్టాలు ఇవ్వాల్సిందేనని ఆయన డిమాండ్ చేశారు. అదేవిధంగా పంట నష్టపరిహారం వెంటనే విడుదల చేయాలని, నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల అధ్యక్షుడులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, కిసాన్ కాంగ్రె స్ నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, ఆయా కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో అధికారం చేపట్టితీరుతాం

-భూములు అమ్మి పాలన సాగిస్తున్న దుర్మార్గుడు కెసిఆర్
-బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్



వికారాబాద్ జిల్లా కేంద్రంలో పార్టీ కార్యాలయం ప్రారంభిస్తున్న బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్



విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్

**వికారాబాద్, నవంబర్ 30, ప్రభాతవార్త:**
వచ్చే ఎన్నికల్లో అధికారం చేపట్టి తీరుతామని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ ఆశాభావం వ్యక్తం చేశారు. బుధవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో జిల్లా బీఎస్పీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అంతకుముందు జిల్లా కేంద్రంలోని ఆలంపల్లి దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేసి, బీఎస్పీ నాయకులతో పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ, భూములు అమ్మి పాలన సాగిస్తున్న దుర్మార్గుడు సీఎం కేసీఆర్ అని మండిపడ్డారు. తెలంగాణ ప్రజలను మద్యం మత్తులో ముంచుతూ, బానిసలు చేశారనిఆందోళన వ్యక్తం చేశారు. వికారాబాద్ జిల్లాలో బీఎస్పీ బలంగా ఉందని, జిల్లాలో ఉన్న నాలుగు నియోజకవర్గాల్లో బీఎస్పీ విజయ దుందుభి మోగిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణకు బహుజన్ సమాజ్ పార్టీ చారిత్రక అవసరం ఉందన్నారు. కాంగ్రెస్, బీజేపీ, టీఆర్ఎస్ పార్టీలు రాష్ట్రాన్ని దోచుకునేందుకు పనిచేస్తున్నాయి తప్ప, ప్రజల జీవితాలు బాగుచేసేందుకు కాదని విమర్శించారు. గత రెండు వారాలుగా తెలంగాణలో వీరోచిత పోరాటం చేస్తున్నామని, కుటుంబ పాలనకు చరమ గీతం పడతామని తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం దొడ్డిదారిన అగ్రవర్గాల్లో ఉన్న ప్రజలకు 103వ సవరణ బిల్లు తీసుకువచ్చి, 8 శాతం మంది అగ్రవర్గాల ప్రజలకు 10శాతం రిజర్వేషన్లు ఎలా పెంచుతారని ప్రశ్నించారు. తెలంగాణలో 50 శాతం ఉన్న బీసీలకు ఎందుకు 25 శాతం మాత్రమే రిజర్వేషన్లు అమలు అవుతున్నాయని ఎద్దేవ చేశారు. ఛత్తీస్‌ఘడ్ లో 81, జార్ఖండ్‌లో 77, తమిళనాడు 69 శాతం రిజర్వేషన్లు అమలు అవుతుండగా, తెలంగాణలో ఉన్న బీసీలకు రిజర్వేషన్లు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. రాష్ట్రంలోని ఎస్సీ లకు , మైనార్టీలకు రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ మత విద్వేషాలు రెచ్చగొట్టడం సరికాదని, బైంసా ఘటనలో చేసిన వాఖ్యలు ఉపసంహరించుకోవాలని హెచ్చరించారు. దేశంలో జనాభా గణన ఎందుకు జరగడం లేదని, నాయి బ్రాహ్మణులకు నోటి కాడా ఉన్న కూడుని లాగేసుకునే ప్రయత్నం బీజేపీ ప్రభుత్వం చేస్తుందని విమ ర్శించారు. సెలూన్ షాపులు పెట్టుకునేందుకు జియో, రిలయన్స్ కంపెనీ లకు ఎలా అనుమతులు ఇస్తారని ప్రశ్నించారు. నాయి బ్రాహ్మణులకు తమ పార్టీ మద్దతు ఎప్పుడు ఉందని, ముందుండి ధర్నాల ు నడిపిస్తామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్న ఆర్టీసీ కార్మికులు న్యాయం చేస్తామని, కేసీఆర్ చేతగాని తనం వల్లనే తెలంగాణలో 3వేల మందికి రీ ఆప్షన్ ఇచ్చిన దుర్మా ర్గుడు కేసీఆర్ ఉద్ఘాటించారు. విద్యుత్ ఉద్యోగుల ఆత్మహత్యలు చేసుకు న్నారని గుర్తు చేశారు. నేడు తెలంగాణ ఉద్యోగులతో గొడ్డు చాకిరి చేయిసు్తన్నారని, విఆర్ఏ వ్యవస్థను నాశనం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని మండిపడ్డారు. దళితుల అసైన్మెంట్ భూములు గుంజుకొని, గుంజుకున్న భూములకు పరిహారంగా ఎకరాకు రూ.5 ుంచి 10 లక్షలు పాడేశారని అన్నారు. బీఎస్పీ అధికారంలోకి వస్తే దళితులకు మళ్లీ వారి భూములు వారికే తిరిగి పంచుతామని హామీ ఇచ్చారు. విద్యార్థులకు ఉపకారవేతనాలు ఇవ్వకుండా, గురుకుల భవనాలు కట్టకుండా చోద్యం చూస్తున్నారని ఆరో పించారు. ప్రభుత్వ భవనాలకు బాబాసాహెబ్ అంబేద్కర్ పేరు పెడితే సరి పోదని, ఆయన ఎవరికోసమైతే పోరాటం చేశారో ఆ వర్గాల ప్రజలకు న్యాయం చేయాలని అన్నారు. రాబోయే ఎన్నికల్లో వికారాబాద్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో బీఎస్పీ విజయ దుందుభి మోగిస్తుందని, జిల్లాలో ఉన్న 4 నియోజకవర్గములలో అభ్యర్థుల ు పోటీలో నిలబెడతామని పేర్కొ న్నారు. లిక్కర్ స్కామ్‌లో కోట్లు సంపాదించుకొని ఇతర దేశాలకు, ఇతర రాష్ట్రాలకు పంపుతున్నారని ఆరోపించారు. బహుజన సమాజ్ పార్టీ కేవలం పేద ప్రజల కోసమే పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జి. క్రాంతికుమార్, వికారాబాద్ నియోజకవర్గ ఇంచార్జి పెద్ది అంజయ్య, రాష్ట్ర సమన్వయ కర్త చంద్రశేఖర్, నాయకులు యాదగిరి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## టిఫాస్కానింగ్ వైద్యురాలిని నియమించాలని వినతి



మంత్రి మల్లారెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**ఘట్‌కేసర్, నవంబర్ 30, ప్రభాతవార్త:**
ఘట్‌కేసర్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో ప్రారంభించిన టిఫా స్కానింగ్‌కు రెగ్యులర్ వైద్యురాల్ని నియమించాలని ఘట్‌కేసర్ నేతలు బుధవారం రాష్ట్ర కార్మికశాఖ మంత్రి చామకూర మల్లారెడ్డికి వినతిపత్రం అందజేశారు. గర్భిణీస్త్రీలలో పిండం ఎదుగుదల, కదలికలను తెలుసుకోవడానికి 4 రోజుల క్రితం ఘట్‌కేసర్ సీహెచ్‌సీలో ప్రభుత్వం మంజూరు చేసిన టిఫాస్కాన్‌ను మల్లారెడ్డి సహకారంతో డిఎంహెచ్ఓ ఆధ్వర్యంలో యంత్రాన్ని అందుబాటులోకి తెచ్చారని తెలిపారు. టిఫా స్కాన్ చేసి నివేదిక ఇవ్వడానికి స్కానింగ్ రేడియాలజిస్ ట అవసరముందని పర్మనెం ట్‌గా ఇక్కడ విధులు నిర్వహించేలా వైద్యురాలని నియమించేందుకు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దీనిపై మంత్రి మల్లారెడ్డి స్పందిస్తూ రాష్ట్ర వైద్యఆ రోగ్యశాఖ మంత్రి హరీష్‌రావుతో మాట్లాడి స్కానింగ్ వైద్యురాలని నియమిస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో మున్సిపల్ వైస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, ఆసుపత్రి అభివృద్ధి సలహా సంఘం సభ్యురాలు అబ్బగోని మీనా, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్‌గౌడ్, కీసరగుట్ట ట్రస్టుబోర్డు డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్‌లు ఉన్నారు.

## యాడారం అటవీ ప్రాంతం సందర్శన

-రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వేటర్ లోకేశ్ జస్వల్
-సిఎంపిఎ స్కీం ప్లాంటేషన్ పనుల పరిశీలన, తనిఖీలు



యాడారంలోని అటవీ ప్రాంతాన్ని సందర్శించిన రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ ఛీఫ్ కన్జర్వేటర్ లోకేశ్ జస్వల్, పాల్గొన్న పలువురు అటవీశాఖ అధికారులు, సిబ్బంది

**శామీర్‌పేట, నవంబరు 30, ప్రభాతవార్త**
యాడారం గ్రామ పరిధిలోని అటవీ ప్రాంతాన్ని రాష్ట్ర అటవీ శాఖ ప్రిన్సిపల్ ఛీఫ్ కన్జర్వేటర్ లోకేశ్ జస్వల్ సందర్శించారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని యాడారం గ్రామ పరిధిలోని అటవీ ప్రాంతంలో సిఎంపిఎ స్కీంలో చేపట్టిన ప్లాంటేషన్, మినీ పారకలేషన్ ట్యాంక్, పలు పనులను ఆయన పరిశీలించి తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సైదులు, డిఎఫ్ఓ జానికిరామ్, శామీర్‌పేట రేంజ్ ఆఫీసర్ విజయభాస్కర్, సెక్షన్ ఆఫీసర్ నాగేశ్వర్‌రావు, స్నేహ, బీట్ ఆఫీసర్ సుదర్శన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని హత్య చేసిన కొడుకుకు యావజ్జీవ కారాగార శిక్ష

**పూడూరు, నవంబర్ 30, ప్రభాతవార్త :**
తండ్రిని హత్య చేసిన కొడుకుకు జిల్లా సెషన్స్‌కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష, రూ. 2 వేల జరిమానా విధించిన సంఘటన బుధవారం వికారాబాద్ జిల్లా చెన్‌గోముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. చెన్‌గోముల్ ఎస్ఐ భీంకుమార్ తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా పూడూరు మండలం పరిధిలోని సోమన్‌గుర్తి గ్రామం, దళిత కులానికి చెందిన గుడుపల్లి వెంకటయ్య (32) వృత్తి పేయింటర్ అనేవ్యక్తి, 2020 సంవత్సరం జూన్‌నెల 10వ తేదీనాడు తన తండ్రికి వచ్చే పించిన్ డబ్బులు ఇవ్వాలని తన తండ్రి రామయ్యతో గొడవకు దిగాడు. దీంతో డబ్బులు ఇచ్చేందుకు రామయ్య నిరాకరించడంతో కోపోద్రిక్తుడైన వెంకటయ్య తన తండ్రి రామయ్యను సాయంత్రం 5 గంటల ప్రాంతంలో కొట్టి, ఇంట్లో తాడుతో గొంతుకు ఉరివేసి చంపాడు. ఇట్టి సంఘటనపై నాటి సిఐ లక్ష్మారెడ్డి సమక్షంలో చెన్‌గోముల్ ఎస్ఐ భీంకుమార్ క్రైం నెంబర్ 79బై 2020, యు బైఎస్ 307 ఐపిసిగా కేసు నమోదు చేసి కోర్టుకు పంపినట్లు తెలిపారు. అయితే 30.11.2022 నాడు ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్‌జడ్జీకోర్టు గుడుపల్లి వెంకటయ్యకు యావజ్జీవ కారాగార శిక్ష, రూ.2 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించినట్లు ఎస్ఐ భీంకుమార్ తెలిపారు.

## ఎజెండాపై చైర్‌పర్సన్‌కే సర్వాధికారాలు .!

- మున్సిపల్ యాక్ట్ ప్రకారం నడుచుకోవాలి
- తేల్చిచెప్పిన సిడీఎంఏ అధికారులు
- మీడియాకు వెల్లడించిన చైర్‌పర్సన్ స్వప్న



విలేకరులతో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న

**తాండూరు, నవంబరు 30, ప్రభాతవార్త :** మున్సిపల్ ఎజెండా విషయంలో చైర్‌పర్సన్‌కే సర్వాధికారాలు ఉంటాయని, మున్సిపల్ కమిషన్, ఇతర అధికారులు జోక్యం చేసుకోరాదని సీడీఎంఏ అధికారులు తేల్చిచెప్పినట్లు మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న మీడియా ముందు వెల్లడించారు. మున్సిపల్ యాక్ట్ ప్రకారం నడుచుకోవాలని సూచించడం జరిగిందని తెలిపారు. తాండూరు మున్సిపాల్టీకి సంబంధించి తనకు తెలియకుండా బడ్జెట్ ఎజెండా ఆమోదం, తన సంతకం లేకుండా ఎజెండా తయారు చేయడం తదితర అంశాలతో పాటు చైర్‌పర్సన్‌గా తన హక్కులపై మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఈ విషయంపై కోర్టు మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులకు ఇరువురి వివరణ సేకరించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. హైకోర్టు ఆదేశాల మేరకు మంగళవారం మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి కార్యాలయంలో మున్సిపల్ చైర్‌పర్సన్ స్వప్న, మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ అశోక్‌కుమార్ తమ వాదనలు వినిపించారు. అయితే, మున్సిపల్ శాఖ ముఖ్య కార్యదర్శి వద్ద జరిగిన విచారణపై బుధవారం చైర్‌పర్సన్ స్వప్న తన నివాసంలో విలేకరులకు వివరించారు.. మున్సిపల్ ఎజెండా ఆమోదం విషయంలో మున్సిపల్ ఇంచార్జ్ కమిషనర్ తీరును ఉన్నతాధికారులు తప్పుబట్టినట్లు ఆమె పేర్కొన్నారు. మున్సిపల్ ఎజెండా ఆమోదం విషయంలో చైర్‌పర్సన్‌కే సర్వాధికారాలు ఉంటాయని ఉన్నతాధికారులు తేల్చిచెప్పినట్లు వివరించింది. అధికారులు మున్సిపల్ యాక్ట్ ప్రకారం నడుచుకోవాలని సూచించడం జరిగిందని తెలిపారు. భగవంతుడు మా వెంటే ఉన్నాడని చైర్‌పర్సన్ సంతోషం వ్యక్తం చేసింది. న్యాయం తమవైపే ఉందన్న విషయం అధికారులు గుర్తించడం జరిగిందని అన్నారు. ఉన్నతాధికారులు ఇరువురి వాదనలు రెండుగంటల పాటు క్షుప్తంగా విన్నారని తెలిపారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నించిన అధికారులపై చర్యలు తప్పవని పేర్కొన్నారు.

# శామీర్‌పేటలో బొడ్రాయి ప్రతిష్ట వేడుకలు

-హనుమాన్ దేవాలయంలో పూజలు -గ్రామంలో ఇంటింటా ఊరేగింపు జరిగిన వైనం
-డిసెంబరు 2,3,తేదీల్లో ప్రతిష్ట పూజలు -4న బోనాలు



శామీర్‌పేటలో బొడ్రాయి ప్రతిష్ట సందర్భంగ గ్రామంలో బొడ్రాయి, పోతలింగరాజుల విగ్రహాల ఊరేగింపులో పాల్గొన్న సర్పంచు వి.బాలమణి, ఉపసర్పంచు, వార్డుసభ్యులు, ప్రజాప్రతినిధులు,



బొడ్రాయి ప్రతిష్ట సందర్భంగ గ్రామంలో బొడ్రాయి, పోతలింగరాజుల విగ్రహాల దృశ్యం

**శామీర్‌పేట, నవంబరు 30, ప్రభాతవార్త**
శామీర్‌పేటలో బొడ్రాయి ప్రతిష్ట పండుగ సందర్భంగ బుధవారం ఉదయం హనుమాన్ దేవాలయంలో పూజలు చేసి గ్రామంలోని ఇంటింటా ఊరేగింపు నిర్వహించారు. రెండు రోజుల పాటు గ్రామంలోని అన్ని వీధుల్లో బొడ్రాయి (గ్రామ దేవత) నాభిశిలను, పోతలింగరాజు విగ్రహాలను గురువారం కూడ ఊరేగించనున్నారు. శుక్ర, శనివారం రోజుల్లో ప్రత్యేకంగ బొడ్రాయి ప్రతిష్ట సందర్భంగ ప్రత్యేక పూజలు వేదపండితులు నిర్వహించనున్నారు. ఆదివారం బొడ్రాయి గ్రామ దేవతలకు బోనాలు చేసి భక్తులు మొక్కులు తీర్చుకోనున్నారు. శామీర్‌పేటలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవాల సందర్భంగ గ్రామ దేవత పండుగగా భావించి పెద్ద ఎత్తున నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. గ్రామంలో స్వాగతతోరణాలు విద్యుత్ దీపాలతో ఏర్పాటు చేశారు. ఈ డిసెంబరు 4వ తేదీ వరకు బొడ్రాయి పండుగ ఉత్సవాలు ఘనంగ జరుగనున్నాయి. శామీర్‌పేటలోని పలు దేవతల ఆలయాన్నింటిని గ్రామ బొడ్రాయి పండుగ సందర్భంగ అలంకరించారు. గ్రామ సర్పంచు వి.బాలమణి, పాలకవర్గం ఆధ్వర్యంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవాలు జరుగుతున్నాయి. దీనిలో ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటున్నారు. శామీర్‌పేటలో ప్రధాన చౌరస్తాల వద్ద, గ్రామం లోపల రోడ్డుకు ప్రధాన ధ్వారాలను ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజలు, భక్తులు దర్శించుకోవటానికి పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు. ఎంపిపి డి.ఎల్లుబాయిబాబు, గ్రామ సర్పంచు వి.బాలమణి, ఎంపిటిసి డి.సాయిబాబు, ఉపసర్పంచు ఎన్.రమేశ్‌యాదవ్, సొసైటీ వైస్‌చైర్మన్ ఐలయ్య యాదవ్, డైరక్టర్ భూమిరెడ్డి, శ్రీకట్టమైసమ్మ ఆలయ చైర్మన్ ప్రభాకర్ యాదవ్, సభ్యులు, పలువురు గ్రామ వార్డుసభ్యులు, కోఆప్షన్‌సభ్యులు, మాజీ సర్పంచులు, పలువురు నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొంటున్నారు. శామీర్‌పేట మండల టిఆర్ఎస్ అధ్యక్షులు వి.సుదర్శన్ గ్రామ పంచాయతీకి నూతన వాహనాన్ని విరాళంగ అందజేశారు. ఆ నూతన వాహనంలోనే బొడ్రాయి, పోతలింగరాజుల విగ్రహాలు (నాభిశిల)లు ఊరేగింపు నిర్వహించటం ప్రాధాన్యతను సంతరించుకుంది. శామీర్‌పేటలో బొడ్రాయి ప్రతిష్ట సందర్భంగ గ్రామంలో పండుగ వాతావరణం ఆరంభమైంది. గ్రామ ప్రజల సహకారం, అందరి ఐక్యతతో గ్రామ బొడ్రాయి పండుగ ఉత్సవాలు ఘనంగ జరుగుతున్నాయి.

## ఆలయ పునర్నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తా

### -మాజీ సర్పంచ్ రాజు నాయక్



ఆలయ పునర్నిర్మాణ పనులు చేపడుతున్న దృశ్యం

**యాచారం, నవంబర్ 30 ప్రభాతవార్త**

మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలోని శ్రీశ్రీశ్రీ పోతులూరి వీర బ్రహ్మేంద్రస్వామి ఆలయ పునర్నిర్మాణ పూజా కార్యక్రమాలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ పునర్నిర్మాణానికి అయ్యే ఖర్చును మొత్తం తానే భరిస్తానని మాజీ సర్పంచ్ రాజు నాయక్ ప్రకటించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు, విశ్వ బ్రాహ్మణ కుల పెద్దలు, రాజునాయక్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఉదయశ్రీ, బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ బిల కంటి శేఖర్‌రెడ్డి, కుల పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలను ప్రజలందరికీ చేరవేయాలి

### -సర్పంచ్ సంతోష మల్లేష్



సమావేశంలో కార్యకర్తలతో కాలె మల్లేష్, నాయకులు

**యాచారం, నవంబర్ 30 ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అర్థమయ్యేలా చైతన్యపరచాలని గ్రామ సర్పంచ్ కాలె సంతోష మల్లేష్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని తమ్మలోనిగూడ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు గొరిగె ఐలయ్య ఆధ్వర్య ంలో ముఖ్యమంత్రి కెసిఆర్ చేపడుతున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేలా కమిటీని ఏర్పాటు చేశారు. ఈ కమిటీ గ్రామశాఖ కార్యకర్తలను భాగస్వాములను చేసినట్లు ఆయన తెలిపారు. భాధ్యత తీసుకున్న కార్యకర్తలు కష్టపడి పనిచేసి రాబోయే ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించే దిశగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శివయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఫొటోగ్రాఫర్ల అశ్రు నివాళి



ఆమనగల్లులో మృతుని చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఫోటోగ్రాఫర్లు

**ఆమనగల్లు, నవంబర్30, ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో అసువులు బారిన నాగర్‌కర్నూల్ జిల్లా వెల్దండ మండలం రాఘాయిపల్లి గ్రామానికి చెందిన ఫోటోగ్రాఫర్ మల్లేశ్ మృతికి ఆమనగల్లు ఫోటోగ్రాఫర్ల అసోషియేషన్ సభ్యులు సంతాపం వ్యక్తం చేశారు. పట్టణంలోని రాజీవ్ చౌరస్తా జాతీయ రహదారిపై మృతుడు మల్లేశ్ చిత్రపటాన్ని ఏర్పాటు చేసుకుని పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. వృత్తితో పాటు ఫోటోగ్రాఫర్ల సంక్షేమానికి మృతుడు మల్లేశ్ కృషి మరవలేనిదన్నారు. మృతుని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని వారు కోరారు. కార్యక్రమంలో కాడిగె సత్యం, ఎంఏ పాష, అలీమ్, కుకుడాల గణేశ్, చందునాయక్, ఖలీమ్, వస్పుల శ్రీకాంత్, జబ్బార్, రఫీ, ముక్కెరి వెంకటేశ్, నాజర్, గిరి, నర్సింహ్మా, ఫిర్దోస్ ఉన్నారు.

## ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి



దేవాలయ నిర్మాణానికి చెక్కును అందజేస్తున్న ఎంపీటీసీ

**షాబాద్, నవంబర్ 30, ప్రభాతవార్త :**

ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని షాబాద్ ఎంపీటీసీ-2 ఆశోక్ తెలిపారు. సంకేపల్లిగూడ గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయానికి బుధవారం రూ.20వేల చెక్కును గ్రామస్థులకు అందజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని, ఆధ్యాత్మికచింతనతో మానసిక ప్రశాంతత చేకూరుతుందన్నారు. ఈకార్యక్రమంలో ఉపసర్పంచ్ రాజేందర్‌రెడ్డి, గ్రామస్థులు శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఔషధరంగంలో వృత్తి నైపుణ్యత అవసరం

### -గుణాత్మకమైన అభివృద్ధిలో సాగాలి

**ఘట్‌కేసర్, నవంబర్ 30, ప్రభాతవార్త:**

ఔషధరంగంలో వస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సీసీఎంబి అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ సీఈఓ డాక్టర్ ఎన్.మధుసూధనారావు అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లోని సంస్కృతి ఫార్మసీ కళాశాలలో బుధవారం బి.ఫార్మసీ, ఫార్మా.డి మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీసీఎంబి అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ సీఈఓ డాక్టర్ ఎన్.మధుసూధనారావు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఫార్మా విద్య అవశ్యకతను వివరిస్తూ ఫార్మసీ రంగంలో ఉన్న ఉపాధి అవకాశాలను తెలియజేశారు. ఔషధ రంగంలో వృత్తి నైపుణ్యాన్ని పెంపొందించుకొని గుణాత్మకమైన అభివృద్ధిలో ముందుకు సాగాలని ఆయన సూచించారు. తల్లిదండ్రుల సహకారం ఉన్నప్పుడే పిల్లలు లక్ష్య సాధన దిశగా ముందుకు వెళ్తారని ఫార్మాలో అవకాశాలపై అధ్యాపకులు విద్యార్థులక అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. ఈసందర్భంగా ముఖ్యఅతిథి మధుసూధనారావును కళాశాల యాజమాన్యం సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల కార్యదర్శి ఎం.రాజేంద్రకృష్ణ, డైరక్టర్ డాక్టర్ మల్లాది రమాకాంత్‌రెడ్డి, ఇంజనీరింగ్ ప్రిన్సిపల్ డాక్టర్ జె.గోవర్ధన్, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ శివకేశవరెడ్డి, ఫార్మసీ ప్రిన్సిపల్ డాక్టర్ పి.అరవిందరెడ్డి, కన్వీనర్ డాక్టర్ సూర్యదేవరకొండ, ఉపకన్వీనర్ డాక్టర్ శిరీష, పరిపాలనాధికారి పురుషోత్తంరెడ్డి, టిపిఓ సుమేధా రమేశ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఫార్మసీ ప్రేరణ కార్యక్రమంలో ప్రసంగించిన సీసీఎంబి అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ సీఈఓ మధుసూధనారావును సన్మానిస్తున్న కళాశాల కార్యదర్శి రాజేంద్రకృష్ణ, డైరక్టర్ రమాకాంత్‌రెడ్డి

# కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చేవరకు రైతు పోరుబాట

### -టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి

**మేడ్చల్ నవంబర్30,ప్రభాతవార్త :**

టిపిసిసి ఆదేశాల మేరకు మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మేడ్చల్ పట్టణంలోని వివేకానంద విగ్రహం వద్ద తెలంగాణ రైతుల పక్షాన రైతు పోరుబాట నిర్వహించారు.మేడ్చల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గోమారం రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన రైతు పోరుబాట కార్యక్రమానికి టిపిసిసి సీనియర్ అధికార ప్రతినిధి సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హామీ ఇచ్చిన రైతు రుణామాఫీని దఫాగా వెంటనే అమలు చేయాలని ధరణిపోర్టల్‌లో ఉన్న సాంకేతిక సమస్యలను గుర్తించి తెలంగాణ రైతాంగం పడుతున్న ఇబ్బందులను వెంటనే పరిష్కరించాలని పేర్కొన్నారు.పండిన ధాన్యాన్ని గిట్టుబాట్టు ధర ఇవ్వాలని తరుగు తేమ శాతం పేరుతో దోపిడికి గురవుతున్న రైతాంగాన్ని కాపాడాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం,రైస్ మిల్లర్ల మధ్య నగిలిపోతున్న రైతులను వెంటనే ఆదుకోవాలని డిమాండ్ చేశారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దిగివచ్చేంత వరకు రైతు పోరుబాట ఆగదు అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు నంది



కంటి శ్రీధర్,రైతు పోరుబాట సమన్వయకర్త సాబేర్ అలీ ,కో ఆర్డినేటర్ తోటకూర జంగయ్య యాదవ్,కుత్బుల్లాపూర్ నియోజకవర్గ నాయకులు భూపతి రెడ్డి,మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు సదానందం ,జిల్లా కాంగ్రెస్ ఏపి బ్లాక్ అధ్యక్షుడు సింగరెణి పోచయ్య,వేముల మహేష్ గౌడ్,మేడ్చల్ మండలాలల,మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆకట్టుకున్న పోలీసు కళా ప్రదర్శన

### -గృహహింస,మహిళలపై అత్యాచారాలపై కఠిన చట్టాలు : ఎస్సై రవిగౌడ్

**కొడంగల్,నవంబర్ 30ప్రభాతవార్త**

గృహహింస,మహిళలపై హత్యాచారాలకు పాల్పడే వారిపై కఠిన చట్టాలు అమలు చేయడం జరుగుతుందని ఎస్సై రవిగౌడ్,రుద్రారం గ్రామ మాజీ సర్పంచ్ దామోదర్‌రెడ్డిలు అన్నారు.జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి ఐపిఎస్ ఆదేశానుసారం బుధవారం మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో నిర్వహించిన పోలీసు కళాప్రదర్శన గ్రామస్తులను ఆకట్టుకుంది.బాల్య వివాహాలు,రోడ్డు ప్రమాదాలు,ఆత్మహత్యలు,గృహహింస,మహిళలపై హత్యాచారాలు, మూఢనమ్మకాలు తదితర అంశాలపై పోలీసు కళాబృందం సభ్యులు జానపద పాటలు, నృత్యాల రూపంలో కళాప్రదర్శనతో అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఎస్సై రవిగౌడ్ మాట్లాడుతు బాల్య వివాహాలు చేయడం వల్ల జరిగే అనర్థాలను వివరిస్తు బాల్య వివాహాలు చేసినా ప్రోత్సహించినా కఠిన చట్టాలు అమలు చేయడం జరుగుతుందన్నారు.అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు గాను ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని,ప్రధానంగా మద్యం సేవించి వాహ



రుద్రారంలో పోలీసు కళాప్రదర్శనలో మాట్లాడుతున్న ఎస్సై రవిగౌడ్

నాలను నడుపరాదన్నారు.అలాగే మూఢనమ్మకాలను ఎవ్వరు నమ్మరాదని, గృహహింస,మహిళలపై హత్యాచారాలకు పాల్పడితే కేసుల నమోదుతో కఠిన చర్యలు తప్పవన్నారు.అనంతరం ఆయా అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.కార్యక్రమంలో గ్రామస్దులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ భృతిని చెల్లించాలి : బిజెపి



మూడుచింతలపల్లి మండల డిప్యూటి తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బిజెపి,బిజెవైఎం నాయకులు

**శామీర్‌పేట, నవంబరు 30, ప్రభాతవార్త**

నిరుద్యోగ భృతిని చెల్లించాలని, ఖాళీలుగ ఉన్న ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలంటూ మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద బిజెపి,బిజెవైఎం నాయకులు ధర్నా నిర్వహించారు. బుధవారం మూడు చింతలపల్లి మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద బిజెవైఎం అధ్యక్షులు గవ్వల వేణు ఆధ్వర్యంలో బిజెపి,బిజెవైఎం నాయకులు ధర్నా చేసి డిప్యూటీ తహసీల్దార్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపర్చిన విధంగ నిరుద్యోగ భృతిని చెల్లించాలని డిమాండ్ చేశారు. అదే విధంగ రాష్ట్రంలో ఖాళీలుగ ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలను చేపడుతామని బిజెపి,బిజెవైఎం నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా కార్యదర్శి వనందాసు సాయిబాబు, బిజెపి మండల కార్యదర్శి వెంకటేశ, ఎస్టీమోర్చ మండల అధ్యక్షులు వీరేశ్‌నాయక్, ఎస్సీ మోర్చ మండల అధ్యక్షులు దప్పు రతన్, మండల కమిటీ ట్రెజరర్ అరుణ్, సీనియర్ నాయకులు బాబు, బిజెవైఎం వైస్‌ప్రసిడెంట్ పరమేశ్, సూర్యగౌడ్, గణేశ్, శ్రీశైలం, వెంకటేశ, తదితరులు పాల్గొన్నారు.

## హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

### బీజేపీ మండల అధ్యక్షులు కోణం విఠల్

**పెద్దశంకరంపేట, నవంబర్ 30ప్రభాతవార్త:** ఇచ్చిన హామీలను అమలు చేయడంలో టీఆర్ఎస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ మండల అధ్యక్షుడు కోణం విఠల్ అన్నారు. బుధవారం పెద్దశంకరంపేటలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ దళితులకు మూడెకరాలు, నిరుద్యోగులకు భృతి, ఇంటింటికీ ఉద్యోగం, గిరిజన బంధు, దళితబంధు వంటి హామీలు నీటి మూటలుగానే మిగిలిపోతున్నాయన్నారు. మండలంలో సంగారెడ్డిపేట, ఇసుకపాయల తండా, కట్టెల వెంకటాపూర్, జంబికుంట నుండి టెంకటి రోడ్లు, దీతో పాటు పట్టణంలోని పలు కాలనీల్లో రహదారులు అధ్వాన్నంగా మారినా స్థానిక ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని విమర్శించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను వెంటను అమలు చేయాలని ఈ సందర్భంగా తీర్మాణం చేశారు. కార్యక్రమంలో ఓబీసీ అధ్యక్షులు శ్రావణ్, నాయకులు మంగళి కృష్ణ, దమ్ము లక్ష్మయ్య, అంజయ్య, సుభాష్, బాబు రాథోడ్, నీరుడి విశ్వనాథం, మశ్చేందర్, ఆయా గ్రామాల పార్టీ అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగాల భర్తీకి సిద్ధం చేయనున్నట్లు వెల్లడి

నాగారం నవంబర్30,ప్రభాతవార్త : అతిపెద్ద వినియోగదారులు ఎలక్ట్రానిక్ బ్రాండ్ సామ్‌సాంగ్ ,దేశవ్యాప్తంగా సామ్‌సాంగ్ ఆర్‌డి ఇనిస్టిట్యూట్ బెంగళూరు,నోయిడా, ఢిల్లీలలో సామ్‌సాంగ్ సెమీకండక్టర్ ఇండియా రీసెర్చ్ సంస్థలతో సహా తన ఆర్‌డి సంస్థల కోసం దాదాపు వేయ్యి ఇంజనీర్లను భర్తీ చేసుకునేందుకు ప్లాన్ చేస్తోంది.2023లో ఈ యువ ఇంజనీర్లు పనిలో చేరి,కృత్రిమ మేథస్సు,మెషీన్ లెర్నింగ్,డిష్ లెర్నింగ్ ఇమేజ్ ప్రాసెసింగ్,ఎల్‌ఓటి కనెక్టవిటీ క్లౌడ్,బిగ్ డాటా,బిజినెస్ ఇంటెలిజెన్స్ ప్రెడిక్టివ్ అనాలసిస్,కమ్యూనికేషన్ నెట్‌వర్కులు,చిప్ పై సిస్టమ్ స్టోరేజ్ సొల్యూషన్ల వంటి కొత్త తరపు సాంకేతికపరిజ్ఞానాలపై పని చేస్తారు.అంతే కాక మేథమ్యాటిక్స్ కంప్యూటింగ్ సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ విభాగాల నుండి కూడా ఉద్యోగులను భర్తీ చేసుకుంటున్నట్లు వెల్లడించింది.

## రంగంపేట మండల కేంద్రంగా ఏర్పాటయ్యే వరకు ఉద్యమం

### -ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్రె ప్రభాకర్

**కొల్చారం, నవంబర్ 30 ప్రభాతవార్త:** రంగంపేటను మండల కేంద్రం గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ ఉపాధ్యక్షుడు పుర్రె ప్రభాకర్ ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రకు ప్రజలు అడుగడుగున బ్రహ్మరథం పట్టారు. రెండవ రోజు పాదయాత్రకు సైతం జనం నీరాజనం పలికారు. కోనాపూర్ నుండి ప్రారంభమైన పాదయాత్ర పైతర, తుక్కాపూర్‌ల మీదుగా రంగంపేట గ్రామంలో అంబేద్కర్ విగ్రహం వరకు సాగింది. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పాదయాత్రను విరమించారు. అంతకంటే ముందు పైతర గ్రామంలో పాదయాత్రకు ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మారెల్లి అనిల్, సర్పంచి వెల్మకన్నె సంతోష ఎల్లేశం, ఎంపీటీసీ ఆరుట్ల ఎల్లయ్యలు ఘనస్వాగతం పలికి పుర్రె ప్రభాకర్‌ను శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా మారెల్లి అనిల్, పుర్రె ప్రభాకర్ మాట్లాడుతూ అంబేద్కర్ స్ఫూర్తితో రంగంపేట మండలకేంద్రంగా ఏర్పాటు అయ్యేవరకు దశలవారిగా దళిత సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమం కొన సాగుతుందన్నారు. నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి వెంటనే రంగంపేటను మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘాల నాయకులు ప్రభాకర్, మహేందర్, జీవేల్, కొండయ్య, పుర్రె మహేష్, దుర్గయ్య, ముర్శేత్, యాదయ్య, సన్నీ, సిద్ధిరాములు, నవీన్, గిరి,లక్ష్మయ్య, పాల్గొన్నారు.

## పలు చికిత్సలను సులభతరం చేస్తుంది

శామీర్ పేట నవంబర్30,ప్రభాతవార్త : రోష్ ఫార్మా ఇండియా దేశంలో రోష్ వారి బ్లూ ట్రీ పేషెంట్ సపోర్ట్ ప్రోగ్రామంలో భాగమైన బ్లూ ట్రి 2.0 మొబైల్ యాప్ అనే కొత్త డిజిటల్ ప్లాట్‌ఫాంను ఆవిష్కరించింది.ఆండ్రాయిడ్,ఐఓఎస్ ప్లాట్‌ఫాంలు రెండింటిలోనూ ఉండే ఈ మొబైల్ అప్లికేషన్,రోగులు వివిధ రకాల పేషెంట్ సపోర్ట్ సర్వీసులను పొందడాన్ని సులభతరం చేస్తుంది.తద్వారా వారి చికిత్సలను సులభతరం చేస్తుంది.ప్రోగ్రామ్ నమోదును వేగవంతం చేయడం ద్వారా రోగి,వైద్యుల అనుభవాన్ని మెరుగుపరచడం పలు రకాల సేవలను పొందడానికి సులభమైన అందుబాటు,ముందస్తు నోటిఫికేషన్లను అందించడం రోగులకు ముఖ్యంగా మారు మూ ల ప్రదేశాలలో ఉన్నవారికి ప్రోగ్రామ్ స్థాయిని అందుబాటును పెంచడం వారి ఫోన్ల ద్వారానే నేరుగా నిర్వహించడానికి వీలుగా చేయడం ఈ యాప్ లక్ష్యమని వెల్లడించింది.

## ప్రమోషన్లతో కూడిన బదిలీలను వెంటనే చేపట్టాలి : యూటీఎఫ్ డిమాండ్

**కొందుర్గు, నవంబర్ 30, (ప్రభాతవార్త) :** ఉమ్మడి రాష్ట్రంలో సాధించుకున్న పదోన్నతులను వెంటనే పున:రుద్ధరించాలని తెలంగాణరాష్ట్ర యూటీఎఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. గురువారం మండల కేంద్రంలోని ఉమ్మడి మండలాల టీఎస్ యూటీఎఫ్ మహాసభ జరిగింది. అనంతరం ఉమ్మడి మండలాల యూటీఎఫ్ శాఖలను ఎన్నుకున్నారు. కొందుర్గు మండల అధ్యక్షులుగా ఆశోక్‌కుమార్, ప్రధాన కార్యదర్శిగా హన్మంత్, ఉపాధ్యక్షులుగా శివకుమార్, లక్ష్మీదేవి, కార్యదర్శులుగా శివలింగమ్మ, రాములమ్మ హధిరాం, ఉమాదేవిలను ఎన్నుకున్నారు.

**చౌదరిగూడెం మండలం**

అధ్యక్షులుగా పి.శేఖర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా కృష్ణ ఉపాధ్యక్షులుగా సీహెచ్ కళావతి, డి.కృష్ణ, కార్యదర్శిగా ఎం.శ్రీనివాస్, నర్సింయులు, రాజ్ కుమార్, లలిత, కోశాధికారులుగా కిషన్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కె.వెంకటమ్మ, శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో వ్యక్తి ఆత్మహత్య

**కుల్కచర్ల నవంబర్30,ప్రభాతవార్త :** ఆర్థిక ఇబ్బందులతో జీవితం విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన కుల్కచర్ల మండల కేంద్రంలో చోటుచేసుకుందని ఎస్ఐ గిరి తెలిపారు.ఆయన తెలిపిన వివరాల మేరకు కుల్కచర్ల మండల కేంద్రంలోనిప్యాటగడ్డ కాలనీకి చెందిన వస్త్రాల నర్సిములు చారి(42) స్థానిక ఎస్‌టి హస్టల్‌లో డైలీ వర్కర్‌గా విదులు నిర్వహించవాడు.రోడ్డు విస్తరణలో ఉన్న చిన్నపాటి పెంకుటిల్లు కూల్చి వేయడంతో అసలే పేద కుటుంబం అందులో ఉన్న ఇల్లు పోగొట్టుకోవడంతో తీవ్ర మనస్తాపానికి గురిఅయ్యేవాడు.ఈ క్రమంలో మంగళవారం సాయంత్రం గుర్తు తెలియని పురుగుల మందు తాగిఇంటికి వచ్చాడు.విషయం గమనించిన కుటుంబసభ్యులు అతనిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించగా అక్కడి నుండి మెరుగైన వైద్యం కోసం మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అక్కడ చికిత్స పొందుతూ బుదవారం ఉదయంచికిత్స పొందుతూ మరణించాడు.అతడి భార్య వస్త్రాల సునీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ గిరి తెలిపారు.

**ముకుంద నాగేశ్వర్..టి జేఏసి చైర్మన్**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజల ఆర్థిక,సామాజిక,అభివృద్ధి కోసం రాజకీయాలు చేయకుండా,స్వతహగా బ్రతికే చైతన్యం రాకుండా ,ఆనిసలుగానే బ్రతకాలన్న దృక్పథంతో దశాబ్దాలుగా పసిచేస్తున్న రాజకీయ పెట్టుబడిదారులు ఇటువంటి చాలా మరణాలకు కారకులని టి జేఏసి చైర్మన్ ముకుంద నాగేశ్వర్ అన్నారు.పనులు సకాలంలో పూర్తయ్యేవిదంగా కాంట్రాక్టర్ చేసే పనులను పర్యవేక్షించని,సకాలంలో పూర్తి చేయకపోతే అతనిపై చర్యలు చేపట్టని అధికారులు,మరియు చేసిన పనులకు సకాలంలో బిల్లులు చెల్లించని ప్రభుత్వాలు కూడా ధాద్యత వహించాలని ఆయన అన్నారు.

**టిఆర్ఆర్ ఆర్థిక సహయం**

కుల్కచర్ల మండల కేంద్రంలో ఆత్యహత్యకు పాల్పడ్డ నర్సిములు చారి కుటుంబానికి పరిగి మాజి ఎమ్మెల్యే టి.రాంమోహన్‌రెడ్డి 5000రూపాయలు ఆర్థిక సహయం అందజేశారు.రోడ్డు విస్తరణలో ఇల్లు కోల్పోవడంతోనే మనస్తాపంతో నర్సిములు బలవన్మరణానికి పాల్పడ్డాడని కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు,,డిసిసి మాజి ఉపాధ్యక్షుడు బొలుసని భీంరెడ్డి,బ్లాక్2 అధ్యక్షుడు కర్రె భరత్‌కుమార్ ఆరోపించారు. నర్సిములు కుటుంబాన్ని అన్ని విదాల ప్రభుత్వం ఆదుకోవాలని ఈ సందర్భంగా వారుసూచించారు.





మృతి చెందిన నర్సిములు (ఫైల్),రోడ్డు విస్తరణలో కూలిన ఇల్లు

## బాలికలు అన్ని రంగాల్లో విజయం సాధించాలి

### -స్పెషల్ ఆఫీసర్ దేవి కిషన్‌నాయక్



సమావేశంలో మాట్లాడుతన్న స్పెషల్ ఆఫీసర్ దేవికిషన్ నాయక్

**కుల్కచర్ల నవంబర్30,ప్రభాతవార్త :**

బాలికలు అన్ని రంగాల్లో విజయం సాధించాలని కస్తూర్బా గాంధి విద్యాలయం ప్రిన్సిపల్ దేవి అన్నారు.బుదవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని కేజీబివిలో మహిళా శిశు సంక్షేమ శాఖ,బాలల పరిరక్షణ విభాగం ఆద్వర్యంలో బాలల చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమ అధ్యక్షులు దేవి బాల్య వివాహల నిషేద చట్టం ,బాల కార్మిక నిషేద చట్టం,బాలల పరిరక్షణ చట్టం,లైంగిక నేరాలనుండి బాలల రక్షణ చట్టం తదితర చట్టాల గురించి ఆమె బాలలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు,అంగన్‌వాడి టీచర్లు,బాలల పరిరక్షణ వేదిక ఆంజనేయులు,చైల్డ్‌లైన్ కో ఆర్డినేటర్ రాంచంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు మండలానికి ఎమ్మెల్యే రాక

**కొందుర్గు, నవంబర్ 30, (ప్రభాతవార్త) :** కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వార మంజూరు అయిన చెక్కులను లబ్ధిదారులకు నేరుగా అందించేందుకు గురువారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ వస్తున్నారని తహసీల్దార్ రమేష్‌కుమార్ తెలిపారు. మండల స్థాయి అధికారులు, అందరు ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## శివమారుతి గీతా అయ్యప్ప దేవాలయం అభివృద్ధికి భారీ విరాళం



శ్రీధర్‌స్వామికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

**షాద్‌నగర్, నవంబర్ 30, (ప్రభాతవార్త) :**

షాద్‌నగర్ పట్టణంలోని శ్రీ శివ మారుతి గీతా అయ్యప్ప దేవాలయ అభివృద్ధి మరమ్మతుల కోసం, దేవాలయ ఆధునీకరణలో భాగంగా ఆలయ ఆవరణలో నూతన ఫ్లోరింగ్ నిమిత్తం ప్రముఖ వ్యాపార సంస్థ సువర్ణభూమి ఇన్ఫ్రా డేవలపర్స్ ప్రైవేటు లిమిటెడ్ యాజమాన్యం సుమారు ఎనిమిది లక్షల రూపాయలు ప్రకటించింది. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ బొల్లినేని శ్రీధర్ స్వామిని కలిసిన ఆలయ నిర్వాహకులు గోలెపు చంద్రశేఖర్, మోముల బసప్ప, మున్సిపల్ మాజీ ఛైర్మన్ అగ్గనూరు విశ్వం, రాఘవేందర్ పదుకొనె, హాజిపల్లి నవీన్, రెటికల్ నందీశ్వర్‌స్వామి తదితరులు శ్రీధర్ స్వామికి ఆలయ కమిటీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ ఓబిసి సెల్ చైర్మన్‌గా లక్ష్మినారాయణ నియామకం

**శామీర్‌పేట, నవంబరు 30, ప్రభాతవార్త**

తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీ ఓబిసి సెల్ చైర్మన్‌గా పెండం లక్ష్మినారాయణ (దేవరయాంజాల్) నియమితులయ్యారు. బుధవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీ దేవరయాంజాల్‌కు చెందిన మున్సిపాల్టీ కాంగ్రెస్ నాయకులు పెండం లక్ష్మినారాయణ(నాని)ను మున్సిపాల్టీ కాంగ్రెస్ ఓబిసి సెల్ చైర్మన్‌గా జిల్లా కాంగ్రెస్ ఓబిసి సెల్ చైర్మన్ గువ్వ రవిముదిరాజ్ నియమించటంతో మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందికంటి శ్రీధర్ నియామక పత్రాన్ని ఆయనకు అందజేశారు. ఏఐసిసి అధ్యక్షులు మల్లిఖార్జున్‌ఖర్గే, జాతీయ కాంగ్రెస్ నాయకులు రాహుల్‌గాంధీ, టిపిసిసి అధ్యక్షులు, ఎంపి రేవంత్‌రెడ్డి, ఏఐసిసి ఓబిసి సెల్ చైర్మన్ కాప్టెన్ అజయ్‌సింగ్‌యాదవ్, తెలంగాణ టిపిసిసి ఓబిసి సెల్ అధ్యక్షులు నూతి శ్రీకాంత్‌గౌడ్‌ల సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని మున్సిపాల్టీ కాంగ్రెస్ ఓబిసి సెల్ చైర్మన్ పెండం లక్ష్మినారాయణ పేర్కొన్నారు. డిసిసి అధ్యక్షులు నందికంటి శ్రీధర్, జిల్లా కాంగ్రెస్ ఓబిసి సెల్ చైర్మన్ గువ్వ రవిముదిరాజ్, టిపిసిసి నాయకులు ఎస్.హరివర్ధన్‌రెడ్డి, తోటకూర వజ్రేశ్‌యాదవ్, తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, పార్టీ నాయకుల సహకారంతో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు కృషి చేస్తానని తనకు ఓబిసి సెల్ చైర్మన్‌గా అవకాశం కల్పించిందుకు, పార్టీ నాయకులందరికి పెండం లక్ష్మినారాయణ దన్యవాదాలు తెలియజేశారు. పలువురు రాష్ట్ర, జిల్లా, మున్సిపాల్టీ కాంగ్రెస్ పార్టీల నాయకులు నూతన చైర్మన్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ అధ్యక్షులు బి.జైపాల్‌రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు మొగుళ్ల శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచు తిరుపతి శంకర్‌గౌడ్, మున్సిపాల్టీ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు కందాల రాము,పాల్గొన్నారు.



తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ ఓబిసి సెల్ చైర్మన్‌గా పెండం లక్ష్మినారాయణకు నియామకపత్రాన్ని అందజేసిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు నందికంటి శ్రీధర్,పాల్గొన్న ఎస్.హరివర్ధన్‌రెడ్డి,తోటకూర వజ్రేశ్‌యాదవ్, బి.జైపాల్‌రెడ్డి, తదితరులు

# పశువులషెడ్డు కూల్చేశారని రైతు ఆందోళన

### -పరమేశ్వర్‌రెడ్డిపై పోలీసులకు ఫిర్యాదు

**ఘట్‌కేసర్, నవంబర్ 30, ప్రభాతవార్త:**

ఘట్‌కేసర్ మున్సిపల్ కొండాపూర్‌లో వెంచర్ నిర్వహకులు దౌర్జన్యం చేసి తమ పశువులషెడ్డు కూల్చివేశారని రైతు బొక్క నర్సింహ్మారెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. కొండాపూర్ సర్వేనంబర్లు 48, 58, 59లలో శ్రీసాయి డ్రీమ్‌హోమ్స్ పేరుతో 40 ఎకరాలలో హెచ్ ఎండిఏ వెంచర్ చేస్తున్నారు. వెంచర్ పరిధిలో ఉన్న నర్సింహ్మారెడ్డికి చెందిన 1-29 ఎకరం భూమిని లేఔట్ చేస్తున్న శ్రీసాయిడ్రీమ్‌హోమ్స్ సంస్థ అభివృద్ధి కింద తీసుకున్నది. ఇక్కడ తీసుకున్న భూమికి మరో చోట కేటాయించి పశువుల షెడ్డు, బోరు వేయించి ఇస్తామని నమ్మించి ఉప్పల్ మాజీ కార్పొరేటర్- కాంగ్రెస్‌పార్టీ నేత, మందుముల పరమేశ్వర్‌రెడ్డి, కె.రమేశ్, ఇతరులు రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని ఇప్పటి వరకు చేయలేద ని బాధితుడు నర్సింహ్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం తమకు ఏలాంటి సమాచారం ఇవ్వకుండా జేసీబీతో తమ పశువులషెడ్డును కూల్చివేశా రని దీనిపై ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశా మని ఆయన తెలిపారు. తనకు 25 పాడిగెదేలు ఉన్నా యని షెడ్డు



కొండాపూర్‌లో కూల్చివేసిన పశువులషెడ్డు (బాధితుడు నర్సింహ్మారెడ్డి)

కూల్చివేయడంతో ఇబ్బందులకు గురయ్యా మని, పశువులను ఎక్కడ కట్టి వేయాలని తన భూమి లోకి వచ్చి దౌర్జన్యం చేసిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని బాధితుడు పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ 1వ వార్డు కౌన్సిలర్ చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొండాపూర్ మాజీ ఉపసర్పంచ్ కొంతం బాల్‌రెడ్డి, మాజీ వార్డుసభ్యులు కొంతం లక్ష్మారెడ్డి తదితరులు చేరుకొని కూల్చివేసిన పశువుల షెడ్డును పరిశీలించి బాధితులతో మాట్లాడి విషయం తెలుసుకున్నారు.

IN THE COURT OF THE HON'BLE V JUNIOR CIVIL JUDGE RANGAREDDY DISTRICT AT : L.B.NAGAR.
O.S.No. 2307 OF 2022
BETWEEN:
K. MANORAMA And Another ...PLAINTIFFS
AND
THE TAHASILDAR, Uppal And Another ...DEFENDANTS
To,
ALL CONCERNED
NOTICE
Please take notice that the Plaintiffs had filed the above Suit seeking to declare them as Legal Heirs of Late K.Venkatraju. The Hon'ble Court had posted the above Suit on 28.12.2022 to receive the objections from persons opposing.
If any person or persons have any objections, claim or concern of whatsoever against such relief, they may put forth their objections before the Hon'ble V Junior Civil Judge, Rangareddy District At: L.B.Nagar on 28.12.2022 at 10:30 AM either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of law.
Hence, this NOTICE.
[BY ORDER OF THE COURT]
Sd/- SUJITH JAISWAL, Advocate
#G-1, Saraswathi Residency, 3-4-340/1, Barkatpura, Hyderabad - 500 027
Mobile No: 764-999-9999

## నేడు కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ

**జిల్లెడు చౌదరిగూడ, నవబంర్ 30,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఆర్యసమాజ్ భవనంలో గురువారం కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు విజయ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులు ఈ కార్యక్రమంలో పాల్గొని చెక్కులు తీసుకోవాలని సూచించారు. అలాగె మండలంలోని ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

**నేడు ఎమ్మెల్యే రాక ..**

జిల్లెడు చౌదరిగూడ మండలానికి గురువారం షాద్‌నగర్ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్ వస్తున్నట్లు టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు హాఫీజ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రభుత్వం నుంచి మంజూరు అయిన కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందజేయనున్నట్లు ఆయన వివరించారు. చెక్కుల పంపిణీ మధ్యాహ్నం 12 గంటలకు ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని అన్ని గ్రామాల ప్రజా ప్రతినిధులు, టీఆర్ఎస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## పాలితిన్ బ్యాగుల పంపిణీ



పాలితిన్ బ్యాగులు పంపిణీ చేస్తున్న ఎంపీడీఓ మహెష్‌బాబు

**జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 30,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం నర్సరీ నిర్వహాకులను ఎంపీడీఓ మహెష్‌బాబు పాలితిన్ బ్యాగులను పంపిణీ చేశారు. వచ్చే వర్షాకాలంలో గ్రామాల్లో మొక్కలు నాటేందుకు ఇప్పటి నుంచి నర్సరీలలో మొక్కలు పెంచే పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే మండలంలోని అన్ని గ్రామాలకు పాలితిన్ బ్యాగులు పంపిణీ చేస్తున్నట్లు ఆయన వివరించారు. గ్రామాలకు ఇచ్చిన లక్షాల మేరకు నర్సరీలలో మొక్కలు పెంచుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం గ్రామాల్లో నర్సరీలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ ప్రవల్లిక, టెక్నికల్ అసిస్టేంటలు వినోద్‌కుమార్, లక్ష్మారెడ్డి, ఫీల్డ్ అసిస్టేంట్ హన్మంత్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఘనంగా సుబ్రహ్మణ్యేశ్వర స్వామి షష్టి పూజలు

**-సుబ్రహ్మణ్యస్వామిని దర్శించుకున్న చైర్మన్ చంద్రారెడ్డి**



**నాగారం నవంబర్30,ప్రభాతవార్త :** తారకాసుర సంహారం కోసమే సుబ్రహ్మణ్యస్వామి షష్టిని ఘనంగా జరుపుకుంటారని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అన్నారు.మున్సిపల్ 15.వార్డు పరిధిలోని ఈస్ట్ గాంధీనగర్ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానంలో స్వామివారి పుష్టి పూజలు ఘనంగా జరిగాయి.ఈ అభిషేక పూజ మహోత్సవానికి చైర్మన్ చంద్రారెడ్డి హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.సాయంత్రం 6గంటలకు స్వామివారి కల్యాణ అభిషేక మహోత్సవం కార్యక్రమం కన్నుల పండుగగా జరిగింది.అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి ఆశీస్సులు పొందారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ...శివుపార్వతుల రెండవ తనయుడు సుబ్రహ్మణ్య స్వామి అని చైర్మన్ చంద్రారెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి,బిజ్జ శ్రీనివాస్ గౌడ్,నాయకులు,కాలనీవాసులు,తదితరులు పాల్గొన్నారు.

## తాండూరు డిపోలో వైద్య శిబిరం



**తాండూరు టౌన్ నవంబర్30,ప్రభాతవార్త :** ఎండి సజ్జనార్ ఆదేశాల మేరకు తాండూర్ డిపోలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని బుధవారం గవర్నమెంట్ డిస్టిక్ హాస్పిటల్ డాక్టర్ ఆనంద్ గోపాల్ రెడ్డి,కెవి.ఎన్ మూర్తి హాజరై డిపో మేనేజర్ సమతతో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా డిపో మేనేజర్ సమత మాట్లాడుతూ...మూడు రోజుల పాటు ఈ వైద్యశిబిర కార్యక్రమం జరుగుతుందని డిపో ఉద్యోగస్తులు అందరికీ మొత్తం బాడీ చెకప్ చేస్తారని తెలిపారు.దాదాపు 400మంది ఉద్యోగస్తులకు బాడీ చెకప్ చేస్తారని తప్పకుండా ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం కార్యక్రమాన్ని ప్రారంభించిన డాక్టర్లను డిపో మేనేజర్ సమత ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ జనార్ధన్ ,ఎంఎఫ్ సాధిక్ ,సూపరింటెంట్ వెంకటేశ్వర్లు ,తదితరులు పాల్గొన్నారు.

## మేడిగడ్డలో అండర్ డ్రైనేజీ నిర్మాణం

**ఆమనగల్లు, నవంబర్30, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండలం మేడిగడ్డ తండాలో నూతనంగా అండర్ డ్రైనేజి నిర్మాణం చేపడుతున్నారు. బుధవారం స్థానిక జడ్పిటిసి అనురాధపత్య నాయక్ సర్పంచ్ అంబర్‌సింగ్‌తో కలిసి పూజాకార్యక్రమాలు నిర్వహించి పనులను ప్రారంభించారు. రూ. 1.45 లక్షల నిధులతో అంతర్గత మురుగు కాల్వ నిర్మాణం చేపడుతున్నట్లు సర్పంచ్ తెలిపారు. ఈసంధర్బంగా జడ్పిటిసి అనురాధపత్యానాయక్ మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతుల కల్పనకు జిల్లా పరిషత్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో అన్ని గ్రామాలకు సముచిత స్థానం కల్పిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో గడ్డమీది తండా సర్పంచ్ ఈశ్వర్‌నాయక్, ఉప సర్పంచ్ మల్లేశ్‌నాయక్, వార్డు సభ్యులు సునీత, జ్యోతి, పత్య, పాండు, శంకర్, గ్రామస్థులు తావుర్యనాయక్, టిఆర్ఎస్ యూత్ వింగ్ నాయకులు వద్దె వెంకటేశ్, పంచాయతీ సెక్రటరీ ఇందిరమ్మ పాల్గొన్నారు.



అంతర్గత మురుగు కాల్వ పనులను ప్రారంభిస్తున్న జడ్పిటిసి అనురాధ, చిత్రంలో సర్పంచ్ అంబర్‌సింగ్ ఉన్నారు.

# ధరణీ ఫోర్టల్‌ను రద్దు చేసి రైతు సమస్యలను తీర్చాలి

**-చేవెళ్ల నియోజకవర్గం సీనియర్ నాయకుడు సున్నపు వసంతం**

**చేవెళ్ల, నవంబర్ 30, ప్రభాతవార్త** ధరణీ ఫోర్టల్‌ను రద్దు చేసి రైతులు ఎదుర్కోంటున్న సమస్యలను పరిష్కరించాలని చేవెళ్ల నియోజకవర్గం సీనియర్ నాయకుడు సున్నపు వసంతం డిమాండ్ చేశారు. ధరణీ ఫోర్టల్‌ను రద్దు చేయాలని కోరుతూ చేవెళ్ళ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అద్వర్యంలో బుదవారం చేవెళ్ల అర్డిఓ కార్యాలయం ముందు ధర్నా చేశారు. అనంతరం చేవెళ్ల అర్డిఓ కార్యాలయం సిబ్బందికి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్బంగా చేవెళ్ల నియోజకవర్గం సీనియర్ నాయకుడు సున్నపు వసంతం మాట్లాడుతూ రైతులను ఇచ్చిన హమిలను పరిష్కరించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ధరణీతో అధికారుల్లో అవినితి విపరితంగా పెరిగిపోయిందన్నారు. గత ఎన్నికల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హమిలను నెరవెర్చకపోవడంతో పాటు ప్రజలను మోసం చేస్తుందన్నారు. రైతు బుణమాఫీ, దరణీ ఫోర్టల్ రద్దు, పోడు భూములకు పట్టాలు, పంట నష్ట పరిహరం, నకిలీ విత్తనాలతో సమస్యలను పరిష్కరించాలన్నారు.రైతు బుణ మాఫీ చేస్తామని చెప్పి గెలిచాక పట్టించుకోవడంలేదన్నారు.ధరణీ ఫోర్టల్ రద్దు చేయకుంటే టిఆఎస్ ప్రభుత్వంను గద్దెదింపుతామన్నారు.పంట నష్ట పరిహరం ఇవ్వాలన్నారు. నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులకునష్ట పరిహరం ఇవ్వాలన్నారు. రైతులను అదుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. రైతు వ్యతిరెక విధానాలను అవలంబిస్తున్న ప్రభుత్వాలకు పుట్టగతులుండవన్నారు.ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ అద్యక్షుడు పడాల వెంకట్‌స్వామి, పిసిసి కార్యదర్శి ఉదయమోహన్‌రెడ్డి,జనాదర్దన్‌రెడ్డి, చేవెళ్ళ సహకార సంఘం చైర్మన్ దేవర వెంకట్‌రెడ్డి, ముడిమ్యాల సహకార సంఘం చైర్మన్ గోనే ప్రతాప్ రెడ్డి,ఎంపిటిసి రాములు, సర్పంచ్ బండారి శైలజ ఆగిరెడ్డి,చేవెళ్ల మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షురాలు దేవర సమతవెంకట్‌రెడ్డి ఉపసర్పంచ్ గంగియాదయ్య, మండల పార్టీ అద్యక్షుడు వీరేందర్‌రెడ్డి,సీనియర్ నాయకుడు పడాల ప్రభాకర్, మదుసూదన్‌గుప్తా,శ్రీనివాస్‌గౌడ్, పెంటయ్యగౌడ్, యాలాల మహేశ్వర్‌రెడ్డి,పాండుయాదవ్,నారాయణదాస్, మల్లారెడ్డి,మాణిక్యం,పడాల రాములు, బూర్ల సాయినాథ్, కోరే రాజు, జనార్దన్, వాజీద్, మాదవరెడ్డి, శ్రీశైలం, బండారు వెంకట్‌రెడ్డి,బూరాన్ ప్రభాకర్, బిజెపి నాయకులు శర్వలింగం, అత్తిల్లి అనంతరెడ్డి, యూత్ కాంగ్రెస్ అద్యక్షుడు మద్దెల శ్రీనివాస్,మాజీ ఉప సర్పంచ్ టెకులపల్లి శ్రీనివాస్,ఆగిరెడ్డి,రవీందర్‌రెడ్డి,దుర్గాప్రసాద్,బూరాన్ సురేష్, పిఎసిఎస్ డైరెక్టర్ మధుసూదన్‌రెడ్డి, వార్డు మెంబర్‌లు ఇరమ్మోళ్ల మల్లేష్ తదితరులు పాల్గోన్నారు.



అర్డిఓ కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేస్తున్న చేవెళ్ల నియోజకవర్గం సీనియర్ నాయకుడు సున్నపు వసంతం

# పార్టీని బలోపేతం చేసే దిశగా ముఖ్యకార్యకర్తల సమావేశం

**కొత్తూర్, నవంబర్ 30, ప్రభాతవార్త :** టీఆర్ఎస్ పార్టీని బలోపేతం చేసే దిశగా ప్రతి కార్యకర్త ఓ సైనికుల అడుగులు వేయాలని, టీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు ప్రతి బూతుకు ఇద్దరి ఇంచార్జీల చొప్పున నియమించాలని టీఆర్ఎస్ పార్టీ అగ్ర నాయకత్వం నిర్ణయించిన నేపథ్యంలో బుధవారం కొత్తూర్ మండలంలోని పెంజర్లలో టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మొండే కృష్ణయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన టీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ పిన్నింటి మధుసూదన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర భంగా ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడ లేవన్నారు. సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని దేశ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. ఈకార్యక్రమంలో టీఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు దేశాల జైపాల్, టీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు దామోదర్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు చెక్కల సత్తయ్య, మాజీ గ్రామకమిటీ అధ్యక్షుడు రాజు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేశాల బీమయ్య, దేశాల రమేష్,టీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.



నియామక పత్రం అందజేస్తున్న ప్రజాప్రతినిధులు

# విద్యార్థులు లక్ష్యాన్ని సాధించే వరకు విశ్రమించకూడదు

**-ఎంపిపి అనురాధ రమేష్**



సమస్యలను అడిగి తెలుసుకుంటున్న యంపిపి, వైస్ యంపిపి

**పెద్దేముల్, నవంబరు 30, ప్రభాతవార్త:** విద్యార్థులు ముందుగా ఒక లక్ష్యాన్ని ఎంచుకొని ఆ లక్ష్యాన్ని సాధించే వరకు విశ్రమించకూడదని యంపిపి టి.అనురాధరమేష్, వైస్ యంపిపి మధులత శ్రీనివాస్ అన్నారు. గత ఆయిదు రోజుల క్రితం పెద్దేముల్ మండలంలోని మారెపల్లి కస్తూర్బా గురుకుల పాఠశాలలో 12 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురైన విషయం తెలిసిందే. అందుకు బుదవారం కస్తూర్బా పాఠశాలను యంపిపి టి.అనురాధ, వైస్ యంపిపి మధులత సందర్శించి విద్యార్థినులను,పాఠశాల ప్రిన్సిపాల్ రాజేశ్వరిని అడిగి సమస్యలు తెలుసుకున్నారు. పాఠశాలలో విద్యార్థినుల సంఖ్యకు అనుగుణంగా మరుగుదొడ్లు,స్నానాల గదులు లేకపోవడంతో తమకు ఇబ్బందులు తప్పడంలేదని,అంతేగాకుంగా ఒఆర్ వాటర్‌ట్యాంక్ కూడా నిరుపయోగంగా ఉందని వారి దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్బంగా టి.అనురాధ, మధులత మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ప్రస్తుతం మంజూరైన నిధుల నుంచైనా, లేదా మండల నిధుల నుంచైనా స్నానాల గదులు, మరుగుదొడ్ల కోసం కేటాయిస్తామని అన్నారు.ఒఆర్ వాటర్ ట్యాంక్‌ను ఉపయోగంలోని తీసుకొచ్చెవిధంగా కృషిచేస్తామని అన్నారు. విద్యార్థినులు కష్టపడి చదివితే మునుముందు భవిషత్తు బంగారు మయంగా ఉంటుందని అన్నారు. కష్టంతో పాటు ఇష్టపడి చదివి అనుకున్న లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థినులను ఉన్నత శిఖరాలకు చేర్చే భాధ్యత ప్రతి ఉపాధ్యాయురాలిపై ఉందని గుర్తుచేశారు.

# గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం కాకుండా చూసుకోవాలి

**శంకర్‌పల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త :** గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం కాకుండా చూసుకోవాలని జిల్లా పరిషత్ సీఈవో దిలీప్‌కుమార్ తెలిపారు. బుధవారం శంకర్‌పల్లి మండలంలోని జన్వాడ గ్రామపంచాయతీని ఆకస్మిక తనిఖీ చేశారు. గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. పారిశుద్ధ్య కార్మికుల వివరాలను, ఖర్చు చేస్తున్న నిధుల గురించి ఆరా తీశారు. గ్రామంలో పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాంగణం, నర్సరీని పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... గ్రామంలో పారిశుద్ధ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. గ్రామంలో మురుగు కాల్వలల్లో మురుగునీరును తొలగించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. కాగా గ్రామాల్లో సర్పంచులు, కార్యదర్శులు ప్రజలకు అందుబాటుల్లో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. గ్రామంలో మంచినీటి సమస్యలు, వీధి దీపాల సమస్యలు లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు. పంచాయతీ నిధుల్లో ఎటువంటి అవినీతి జరగకుండా చూసుకోవాల్సి బాధ్యత కార్యదర్శులు చూడాలన్నారు. రికార్డుల్లో ఎటువంటి తప్పిదాలు జరిగినా చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో శంకర్‌పల్లి ఎంపీడీవో వెంకటయ్యగౌడ్, ఎంపీవో గీత, గ్రామసర్పంచ్ గౌడిచర్ల లలితనర్సింహ్మా, కార్యదర్శి ప్రభాకర్ తదితరులు ఉన్నారు.



జన్వాడలో గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలిస్తున్న సీఈవో

## జన్వాడ గ్రామానికి రాకపోకలు బంద్



రోడ్డు పనులను పరిశీలిస్తున్న ప్రజాప్రతినిధులు

**శంకర్‌పల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త :** శంకర్‌పల్లి మండలంలోని జన్వాడ గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై ఇరిగేషన్ వాళ్లు 15రోజుల క్రిందట త్రవ్వడంతో జన్వాడ గ్రామానికి రాకపోకలు నిలిచిపోయాయి. గ్రామానికి వెళ్లే బస్‌లు గాని ఆటోలు వెళ్లే దారి లేక విద్యార్థులు, గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అష్టకష్టాలు పడి మీర్జగూడ గేటు వరకు నడిచి వెళ్లి రాకపోకలు సాగిస్తున్నారు. బుధవారం డీఈ జగన్‌రెడ్డి, జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షుడు మీర్జాగూడ సర్పంచ్ రవీందర్‌గౌడ్, జన్వాడ లలిత నర్సింలు పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు రవీందర్‌గౌడ్ మాట్లాడుతూ....ఇరిగేషన్ డిపార్ట్‌మెంట్ వాళ్లు 15రోజుల క్రితం గ్రామానికి వెళ్లే ప్రధాన రోడ్డును త్రవ్వి అలాగే ఉంచడం ఏమిటని వెంటనే మరమ్మతులు చేపట్టాలన్నారు. జిల్లా, రా ష్ట్రస్థాయి అధికారులు స్పందించి జన్వాడకు రాకపోకలు సాగించేందుకు వెంటనే యుద్ధ ప్రాధిపతికన పనులు చేప ట్టాలన్నారు.



నవాబ్‌పెట్ మండలం అర్కతల గ్రామంలో బుదవారం నిర్వహించిన అయ్యప్ప స్వామి పడి పూజలో పాల్గోన్న చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కెఎస్ రత్నం (చేవెళ్ల - ప్రభాతవార్త)

## హెడ్ కానిస్టేబుల్‌గా పదోన్నతి పొందిన శ్యాంసుందర్



హెడ్‌కానిస్టేబుల్‌గా భాద్యతలు స్వీకరిస్తున్న మేకల శ్యాంసుందర్

**యాచారం, నవంబర్ 30 ప్రభాతవార్త** యాచారం పోలీస్ స్టేషన్‌లో విధులు కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మేకల శ్యాంసుందర్‌కు హెడ్‌కానిస్టేబుల్‌గా పదోన్నతి లభించింది. బుధవారం ఎస్ఐలు ప్రసాద్, వెంకటనారాయణ, గోపాల్‌లు శ్యాంసుందర్‌కు పదోన్నతులకు సంబంధించిన ఉత్తర్వులను అందజేశారు. ఇబ్రహీంపట్నం మండలం నాయినంపల్లి గ్రామానికి చెందిన శ్యాంసుందర్ గత కొన్నేళ్ల నుండి వివిధ పోలీస్ స్టేషన్‌లలో పనిచేసి యాచారంలో హెడ్‌కానిస్టేబుల్‌గా భాద్యతలు చేపట్టడం ఎంతో సంతోషంగా ఉందని వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు.

## పట్టణాలకు చేరుతున్న ప్రజాప్రతినిధులు

**యాచారం, నవంబర్ 30 ప్రభాతవార్త** కొందరు సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తమ పదవీ కాలం ముగియనుండడంతో గ్రామాలను వదిలి పట్టణాలకు చేరుకుని గ్రామాల అభివృద్దిని విస్మరిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలు దగ్గర పడుతుండడంతో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రచారం కోసం ప్రతి దినం సమన్వయం కోసం సమావేశాలు నిర్వహిస్తున్నారు. ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉండకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. స్థానిక నాయకులు, ప్రజలు తమ సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తోచడం లేదని తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. గ్రామాల్లో క్షీణించిన పరిసరాల పరిశుభ్రత, గ్రామాల్లో ఎండిపోతున్న హరితహారం మొక్కలు, గ్రామాల్లో హరితహారం మొక్కలు నాటిన దాఖలాలే లేవన్నట్లుగా అక్కడక్కడ కనిపిస్తున్నాయి. గ్రామాల్లో అభివృద్ధి కుంటు పడకుండా ప్రజాప్రతినిధులు అందుబాటులో ఉండి సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని ప్రజలందరూ కోరుతున్నారు.

## నేత్రదానంతో ఇద్దరి జీవితాలలో వెలుగులు




ఆమనగల్లులో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కసిరెడ్డి నారాయణరెడ్డి

**ఆమనగల్లు, నవంబర్30, ప్రభాతవార్త:** అవయవ దానాల పట్ల ప్రజలలో మరింత చైతన్యం తీసుకురావసిన బాధ్యత స్వచ్ఛంధ సంస్థలు స్వీకరించాలని లయన్స్‌క్లబ్ జోన్ చైర్మన్ కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మరణానంతరం చేసే నేత్రదానంతో మరో ఇద్దరి అంధుల జీవితాలలో వెలుగులు నింపవచ్చని ఆయన తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. బుధవారం ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జోన్ చైర్మన్ మెండేటి చంద్రశేఖర్, డ్రిస్టిక్ చైర్మన్ నటరాజ్ యాదయ్యగుప్తలతో కలిసి రాంరెడ్డి శిబిరాన్ని ప్రారంభించారు. లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు, జిల్లా అంధత్వ నివరాణ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్ష వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కంటి వైద్య నిపుణులు మెండేటి చంద్రశేఖర్ శిబిరానికి హాజరైన 63 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో 34 మందికి దృష్టిలోపం గుర్తించి ఆపరేషన్‌కు సిఫారసు చేశారు. వీరికి లయన్స్‌క్లబ్ ఆఫ్ ఆమనగల్లు వారి సహకారంతో మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ఎనుగొండ లయన్ రాంరెడ్డి ఆసుపత్రికి ప్రత్యేక వాహనంలో తరలించారు. ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించుకుని అదే వాహనంలో తిరిగి స్వస్థలాలకు చేరుకునేలా ఏర్పాట్లు చేశారు. కాగా శిబిరం సంధర్బంగా లయన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ అర్హులైన వారు ఉచిత కంటి వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకుంటుండడంతో హర్షం వ్యక్తం చేశారు. లయన్స్‌క్లబ్ సేవలు పేదలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని ఆనందం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కోశాధికారి కొండల్‌రెడ్డి, క్లబ్ పిఆర్ఓ పాష తదితరులు ఉన్నారు.

## మంచి నేతను కోల్పోవడం బాధాకరం

**-జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు కొమ్ముకృష్ణ**

**నందిగామ నవంబర్30,ప్రభాతవార్త :** ఎదిగిన కొద్ది ఒదగాలని,లక్ష్యం నేరవేరే వరకు విశ్రమించొద్దని చెప్పి ,రాజకీయ పరిజ్ఞానం లేని ఎంతో మంది యువకులను చైతన్యపరిచి వారి జీవితాలకు వెలుగులిచ్చిన ఇమ్ముల్‌నర్వ గ్రామానికి చెందిన మిద్దే కిష్టయ్య ఆకాల మరణం యావత్ దళితజాతికి తీరని నష్టమని రంగారెడ్డి జిల్లా ఎంపిటిసిల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణ స్పష్టం చేశారు.గత కొన్ని నెలలుగా తీవ్ర అస్వస్థతకు గురై హైదరాబాద్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన పెంటనోళ్ల మిద్దె కిష్టయ్యకు నివాళులర్పిస్తూ సంతాపం వ్యక్తం చేశారు.ఆయన మరణవార్త సమాచారం తెలియగానే ఇమ్ముల్ నర్వ గ్రామానికి వెళ్లి కిష్టయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఆ ధైర్య పడోద్దు అండగా ఉంటామని ఆయన కుమారుడు కొత్తూరు ఎమ్మార్పిఎస్ అధ్యక్షుడు పెంటనోళ్ల రవికి ధైర్యం చెప్పినట్లు కొమ్ము కృష్ణ తెలిపారు.ఎంతో మంది నిరుపేదలకు సేవలందించిన కిష్టన్న పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని వేడుకున్నట్లు తెలిపారు.

## కానిస్టేబుల్ అభ్యర్థులు ముమ్మరంగా ప్రాక్టీస్ చేయాలి: శ్రీశైలం



అభ్యర్థులకు పౌష్టికాహారం పంపిణీ చేస్తున్న దృశ్యం

**యాచారం, నవంబర్ 30 ప్రభాతవార్త** పోలీస్ కానిస్టేబుల్, ఎస్ఐ దేహదారుఢ్య పరీక్షలకు ఎంపికైన అభ్యర్థులు ముమ్మరంగా ప్రాక్టీస్ చేసి పోలీస్ ఉద్యోగాలకు ఎంపిక కావాలని కొండాపురం శ్రీశైలం పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని నంది వనపర్తి గ్రామంలో ఎస్ఐ, కానిస్టేబుల్ దేహదారుఢ్య పరీక్షలకు ఎంపికైన 45 మంది అభ్యర్థులు ఒక్కొక్కరికి నెలకు సరిపడా కోడిగ్రుడ్లు, పెసరలు, శెనగలు, పండ్లు పౌష్టికాహారాన్ని ఆయన పంపిణీ చేశారు. అదే విధంగా 1600 మీటర్ల పరుగు పందెం కోసం హ్యాండెడ్ ట్రాక్ గ్రౌండ్ శుభ్రం చేయించి లాంగ్ జంప్ కోసం ఇసుక, వరి పొట్టు, షాట్‌పుట్ ప్రాక్టీస్ కోసం 7 కెజిల షాట్‌పుట్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి షాహిద్, జనిగ శ్రీశైలంలు పాల్గొని తమసహాయ సహకారాలను అందజేశారు.

## అంగన్‌వాడీలకు భారాన్ని తగ్గించాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి

**షాబాద్, నవంబర్ 30, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించి, పనిభారాన్ని తగ్గించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దేవేందర్ అన్నారు. మండల పరిధిలోని సీతారాంపూర్ అంగన్‌వాడీ టీచర్లతో బుధవారం సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... అంగన్‌వాడీ టీచర్లు అనేక యాప్ ద్వారా పనిభారం పెరిగిందని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారితో వెట్టిచాకిరీ చేయించుకుని శ్రమకు తగిన వేతనం ఇవ్వడం లేదన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సరఫరా చేసే బియ్యం, పప్పు, గుడ్లు అన్ని నాసిరకంగా ఉన్నాయని వాటిని నాణ్యమైన సరుకులు సరఫరా చేయాలన్నారు. గర్భిణీలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలనే లక్ష్యంతో అంగన్‌వాడీ కేంద్రాలు ప్రభుత్వాలు ఏర్పాటు చేశాయి కాని నేటి ప్రభుత్వాలు వాటిని తుంగలో తొక్కుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే అంగన్‌వాడీ టీచర్ల సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈకార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

## ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా దత్తు నాయక్

**మహేశ్వరం, నవంబర్ 30, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర ఏఐటీయూసీ మూడవ మహాసభలు యాదగిరిగుట్టలో నవంబర్ 27, 28, 29 తేదీలలో జరిగినాయి మూడవ మహాసభలలో రంగారెడ్డి జిల్లా ఇండస్ట్రీయల్ వర్కర్స్ యూనియర్ జిల్లా ప్రధాన కార్యదర్శి దత్తునాయక్ ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా మహాసభ ఏకగ్రీవంగా ఎన్నిక అయినట్లు దత్తునాయక్ తెలిపారు. రాష్ట్ర కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన రాష్ట్ర జిల్లా నాయకత్వానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఏఐటీయూసీ అభివృద్ధి కోసం కార్మిక వర్గాన్ని సంఘటితం చేసి భవిష్యత్తులో ఉద్యమాలు పోరాటాల నిర్వహించడానికి నా వంతు కృషి చేస్తానని ఒక ప్రకటనలో తెలిపారు.



## నాగారం పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలి : చైర్మన్ చంద్రారెడ్డి

**-మున్సిపల్ కార్యాలయంలో సాధారణ సమావేశం**

**-90లక్షల రూపాయలతో అభివృద్ధి పనులకు తీర్మానం**



**నాగారం నవంబర్30,ప్రభాతవార్త :** నాగారం పట్టణ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి కోరారు.బుధవారం ఉదయం పురపాలక సంఘం కార్యాలయంలో చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి అధ్యక్షతన సాధారణ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పట్టణంలోని వివిధ వార్డుల లో సుమారు 90లక్షల్లో పలు అభివృద్ధి పనులకు తీర్మానించి ఆమోదించారు.ఈ సందర్భంగా చైర్మన్ కౌకుంట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ...నాగారం పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని నిధుల సమీకరణ కోసం కృషి చేస్తున్నానని ఇందుకు కౌన్సిలర్లు అందరూ సహకరించాలని కోరారు.మంచి నీటి సమస్య తీర్చుటకు ప్రత్యేక చొరవ తీసుకుని పెండింగ్ పనులు త్వరగా పూర్తి చేయాలని హెచ్ఎండబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో కమిషనర్ వాణిరెడ్డి,వైస్ చైర్మన్ బండారి మల్లేష్ యాదవ్,మేనేజర్ చంద్రశేఖర్ ,డిఈ రఘు,కౌన్సిలర్లు ,కో ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అభేత్ ఫియా దర్గాలో గంధం కార్యక్రమం



మోత్కుపల్లి గ్రామంలో అభేత్ ఫియా దర్గాలో దట్టీలు కప్పుతున్న వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు అనంద్

**కోట్‌పల్లి, నవంబర్ 30, ప్రభాతవార్త;** కోట్‌పల్లి మండల పరిధిలోని మోత్కుపల్లి గ్రామంలో ఉన్న అభేత్ ఫియా దర్గాలో మంగళవారం నాడు రాత్రి ఎనిమిది గంటలకు గంధం కార్యక్రమంలో పాల్గొని వికారాబాద్ ఎమ్మెల్యే మెతుకు అనంద్ మైనార్టీ నాయకులతో కలిసి దర్గాలో దట్టీలు కప్పి మొక్కులు తీర్చుకున్నారు. ముస్లీం మత పెద్దలు ప్రత్యేక ప్రార్థనలు చేసి మొక్కులు తీర్చుకున్నారు, ఈకార్యక్రమంలో కోట్‌పల్లి టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుందరి అనిల్, మండల వ్యవసాయ కమిటీ వైస్ చైర్మన్ దశరథ్‌గౌడ్, జిన్నారం ఎంపీటీసీ బందయ్య, మైనోద్దిన్,తదితరులు పాల్గొన్నారు,

## నేడే మంత్రి మల్లారెడ్డి రాక

**నాగారం నవంబర్30,ప్రభాతవార్త :** నాగారం మున్సిపల్ చైర్మన కౌకుంట్ల చంద్రారెడ్డి ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించుటకు మంత్రి చామకూర మల్లారెడ్డి నేడు రానున్నాడని చైర్మన్ ఒక ప్రకటనలో తెలిపారు.కార్మిక మంత్రి మల్లారెడ్డి సహకారంతో నాగారం మున్సిపాలిటీ అభివృద్ధి పనులు జరుగుతున్నాయని తెలిపారు.ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి కౌన్సిలర్లు,కో ఆప్షన్ సభ్యులు,నాయకులు హాజరై అభివృద్ధి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చైర్మన్ కోరారు.

## విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకెళ్లాలి

**-చేవెళ్ల గురుకుల ప్రిన్సిపాల్ రమాదేవి**



**మొయినాబాద్, నవంబర్ 30, ప్రభాతవార్త :** విద్యార్థులు విద్యతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని చేవెళ్ల గురుకుల స్వేచ్ఛా బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి అన్నారు. విద్యార్థుల యొక్క టాలెంట్‌ను బయటికి వెళికితీయడానికి ఇగ్నైట్ ఫెస్ట్ నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులు ఇగ్నైట్ ఫెస్ట్‌లో చురుకుగా పాల్గొని వారి యొక్క టాలెంట్‌ను చూపిస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు, విద్యార్థుల ప్రతీభను గుర్తించి వారి పై ప్రతేక దృష్టి సారించి విద్యార్థులకు నచ్చిన రంగాల్లో ప్రత్యేకంగా శిక్షణ ఇస్తామన్నారు. ఎచ్ఆర్ఆర్ పశ్చిమ రీజియన్ పాఠశాలలకి తెలంగాణ సాంఘీక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో 2022 సంవత్సరం యొక్క ఇగ్నైట్ ఫెస్ట్‌లో విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించారు. మొత్తం 17 పాఠశాలల విద్యార్థులు ఈ ఫైస్ట్ లో పాల్గొన్నారు. ఇగ్నైట్ ఫెస్ట్‌లో డ్యాన్స్,స్కిట్, పాటల పోటీలు, ఫ్యాషన్ షో, బెస్ట్ అవుట్ ఆఫ్ వెస్ట్, డ్రాయింగ్ వంటి పోటీలను నిర్వహించారు. జూనియర్ లెవల్ హర్షిని గ్రూప్‌కు మొదటి బహుమతి, ఫ్యాన్సి డ్రెస్ శ్రీనిధికి రెండోవ బహుమతి, సీనియర్ లెవల్ స్కిట్, శ్రీజ గ్రూప్‌కు మూడోవ బహుమతి గెలుచుకున్నారు, ఇగ్నైట్ ఫెస్ట్‌లో బహుమతులు పోందిన చేవెళ్ల గురుకుల స్వేచ్ఛా పాఠశాల విద్యార్థులను బుదవారం బహుమతులు అందజేసి మోడల్స్‌తో సత్కరించి, సర్టిఫికెట్‌లను అందజేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ... విద్యార్థి బం లు అన్ని రంగాల్లో పోటీపడి ఉత్సహంగా పాల్గొని బహుమతులు పోందడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. గురుకులాల కార్యాదర్శి డా,రోనాల్డ్‌రోస్ విద్యార్థులను ఫోన్ లో అభినందించారు.

## ప్రతి పౌరుడు నవసమాజ నిర్మాణానికి పాటుపడాలి

**-మండల ఆర్ఐ రాజిరెడ్డి**

**పెద్దేముల్, నవంబరు 30, ప్రభాతవార్త:** కులాలకు అతీతంగా భారత రాజ్యాంగం ద్వారా పొందుపరిచిన పౌరహక్కులను ప్రతి పౌరుడు అనుభవిస్తు నవసమాజ నిర్మాణానికి పాటుపడాలని మండల ఆర్ఐ రాజిరెడ్డి అన్నారు. బుదవారం పెద్దేముల్ మండలంలోని మంబాపూర్‌లో పౌరహక్కుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్బంగా ఆర్ఐ రాజిరెడ్డి, సర్పంచ్ ఆర్.శ్రావన్,యంపిటిసి వై.శ్రీనివాస్ మాట్లాడుతూ పౌరహక్కుల చట్టం ద్వారా పౌరులు వారికున్న హెచ్చుతగ్గులను, అసమానతలను తొలగించుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు తమ పిల్లలను మంచిగా చదివించుకోవాలని, వారి మంచి భవిషత్తు కోసం ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినీయోగం చేసుకోవాలని అన్నారు. నవసమాజ నిర్మాణంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హస్టల్ వేల్ఫేర్ అధికారి రాజేశ్వర్, పంచాయతీ కార్యదర్శి సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సర్పంచ్

# బ్యాంకర్లు లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలి : కలెక్టర్ నిఖిల

**ప్రభాతవార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి :** బ్యాంకర్లకు నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ నిఖిల బ్యాంకర్లకు సూచించారు.బుధవారం కలెక్టర్ సమావేశ మందిరం లో వివిధ బ్యాంకర్లతో నిర్వహించిన సమావేశానికి విచ్చేసిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ...సెప్టెంబర్ నెలాఖరు లోపు వ్యవసాయ రుణాల కింద 3440 కోట్ల రూపాయలు రుణాలు అందించే లక్ష్యం కాగా 1075 కోట్ల రుణాల అందించి 31శాతం రుణాలను ఇవ్వడం జరిగిందని ఆమె అన్నారు.చిన్న, సూక్ష్మ,మధ్య తరహా పరిశ్రమలకు 1016 రుణాలు అందించే లక్ష్యం కాగా 245 కోట్ల రుణాలు ఇచ్చి 24శాతం లక్ష్యానికి చేరుకోవడం జరిగిందని అన్నారు.ఇతర ప్రాధాన్యత రంగాలకు 1237 కోట్ల రుణాలను అందించవలసి ఉండగా 65కోట్లు అందించి ఐదు శాతం లక్ష్యాన్ని సాధించిందని అన్నారు. మొత్తం ప్రాధాన్యతా రంగాలకు 5692 కోట్ల రుణాల లక్ష్యం కాగా 1385 కోట్ల రుణాలు అందించి 24శాతం సాధించడం జరిగిందని తెలిపారు.ప్రాధాన్యేతర రంగాలకు 952 కోట్ల రుణాల లక్ష్యం కాగా 430 కోట్ల రుణాలు అందించి 43శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందని తెలిపారు.జిల్లా మొత్తం క్రెడిట్ ప్లాన్ ప్రకారం 6644 కోట్ల రుణాల లక్ష్యం కాగా ఇప్పటివరకు ఒక్క 1815 కోట్లు అందించి 27శాతం లక్ష్యానికి చేరుకోవడం జరిగిందని ఆమె తెలిపారు.సెప్టెంబర్ మాసాంతం వరకు గృహ నిర్మాణానికి 80 కోట్లు,ఖరీఫ్ పంట రుణాలకు 855 కోట్ల రుణాలు అందించడం జరిగింది.అదే విధంగా స్వయం సహాయ సంఘాలకు 538 కోట్ల రుణాలు అందించే లక్ష్యంగా కాగా ఇప్పటివరకు 293 కోట్ల రుణాలు అందించి 54శాతం లక్ష్యాన్ని సాధించడం జరిగిందని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.2023-24 సంవత్సరానికి గాను జిల్లాకు 6362 కోట్ల రూపాయల క్రెడిట్ ప్లాన్‌ను రూపొందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. కొందరు బ్యాంకర్లు లక్ష్యాలను అధిగమించడంలో వెనుకబడి ఉన్నారని, బ్యాంకర్లు విరివిగా రుణాలు అందించి లక్ష్యాలను అధిగమించాలని ఆమె తెలిపారు. వివిధ సంక్షేమ శాఖల లబ్ధిదారులకు 2014- 15 నుండి 2017-18 వరకు ఎస్సీ ,ఎస్టీ,మైనార్టీ సంక్షేమ శాఖల లబ్ధిదారులకు సంబంధించిన పెండింగ్ యుసిలను అందించేందుకు ప్రత్యేక క్యాంపులో నిర్వహించి నెల రోజుల్లో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

**ప్రతి వ్యాపారి నగదు రహిత లావాదేవీలు నిర్వహించాలి : ఆదనపు కలెక్టర్ రాహుల్ శర్మ**

జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ...డిజిటల్ తెలంగాణలో భాగంగా జిల్లాలో ప్రతి వ్యాపారి నగదు రహిత లావాదేవీలు నిర్వహించే విధంగా ఏర్పాట్లు చేసుకోవాలన్నారు.ఇందులో భాగంగా గ్రామీణ స్థాయి నుండి మండల స్థాయి వరకు ప్రతి వ్యాపారి వివరాలు సేకరించి డిజిటల్ విధానంలో లావాదేవీలు నిర్వహించే విధంగా బ్యాంకర్లు కృషి చేయాలని ఆయన అన్నారు. జిల్లా పంచాయతీ అధికారి,డివిజనల్ పంచాయతీ అధికారులు తమ పరిధిలోని గ్రామ కార్యదర్శుల సేవలను తీసుకుని డిసెంబర్ 6వ.తేదిలోపు వివరాలను సేకరించి బ్యాంకర్లకు సమర్పించాలని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా 2023-24 రుణ ప్రణాళిక బుక్ లెట్‌ను కలెక్టర్ బ్యాంకర్లు,అధికారులతో కలిసి ఆవిష్కరించారు.బ్యాంకర్ల సమావేశంలో డిఆర్‌డిఓ కృష్ణన్,ఆర్బిఐ ఎల్డిఓ తేజ్ దీపు బహిర,నాబార్డ్ ప్రవీన్ కుమార్,ఎండిసిసిబి సీఈఓ లక్ష్మయ్య,తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ సయ్యద్ యూసుఫ్,ఎస్బిఐ రీజినల్ మేనేజర్ రామకృష్ణ,ఎపిజివిబి రీజినల్ మేనేజర్ సుభాష్,డిటిడబ్ల్యు కోటాజీ,ఎస్సీ కార్పొరేషన్ ఈడి బాబు మోజెస్,మైనార్టీ సంక్షేమ అధికారి సుధారాణి,డిపిఓ మల్లారెడ్డి,డివిజనల్ పంచాయతీ అధికారి అనితలతో పాటు వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# రైతు సమస్యలపై కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా,రాస్తారోకో



కొడంగల్‌లో రోడ్డుపై భైఠాయించి ధర్నా,రాస్తారోకో చేపడుతున్న కాంగ్రెస్ నాయకులు



పరిగిలో ధర్నా చేస్తున్న రామ్మోహన్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు

### కొడంగల్‌లో

**కొడంగల్,నవంబర్ 30ప్రభాతవార్త :** రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలనే డిమాండ్‌తో టీపీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు బుధవారం కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ శ్రేణులు ధర్నా,రాస్తారోకోతో తహాశీల్దార్ కార్యాలయం ఎదుట తాండూర్-మహబుబ్‌నగర్ జాతీయ రహదారి(ఎన్‌హెచ్-167)పై భైఠాయించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.నియోజకవర్గంలోని కొడంగల్,బొంరాస్‌పేట్, దౌల్తాబాద్,మద్దూర్,కోస్గీ మండలాల నుంచి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు భారీగా తరలివచ్చారు. పట్టణంలోని పీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి స్వగృహం నుంచి నినాదాలతో హోరెత్తిస్తు ప్రధాన చౌరస్తాకు చేరుకున్నారు.అనంతరం అక్కడే అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అక్కడి నుంచి ప్రధాన రహదారి గుండా తహాశీల్దార్ కార్యాలయం ఎదురుగా రోడ్డుపై భైఠాయించారు.ఈ సందర్బంగా చేపట్టిన ధర్నాలో పీసీసీ అద్యక్షులు రేవంత్‌రెడ్డి సోదరుడు క్రిష్ణారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డీనేటర్ ముంగి జైపాల్‌రెడ్డి,పీసీసీ ప్రతినిధులు ఎండీ.యుసుఫ్,వార్ల విజయ్‌కుమార్,మద్దూర్ జడ్పీటీసీ రఘుపతిరెడ్డిలు మాట్లాడుతు రైతు సమస్యలపై టీఆర్ఎస్ ప్రభుత్వం అవలంబిస్తున్న వైఖరిని ఎండగట్టారు. ప్రధానంగా రైతులకు గుదిబండగా మారిన ధరణీ పోర్టల్‌ను తక్షణమే ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు.అలాగే ఎన్నో ఏళ్ళుగా పోడుభూములను సాగు చేసుకుంటున్న గిరిజన,ఆదివాసి రైతులకు పట్టాలు అందించకకుండా వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నదని విమర్శించారు.రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రైతులకు రూ.2లక్షల దాకా రుణమాఫీ చేస్తామని పేర్కొన్నారు.అనంతరం వివిధ డిమాండ్‌లతో కూడిన వినతిపత్రాన్ని తహాశీల్దార్ బుచ్చయ్యకు అందజేశారు.కాగా కాంగ్రెస్ నాయకులు ధర్నా,రాస్తారోకోతో ఎక్కడి వాహనాలు అక్కడే రోడ్డుపై నిలిచిపోవడంతో రవాణా వ్యవస్థ స్థంబించింది.కార్యక్రమంలో ఆయా మండలాల నాయకులు నందారం ప్రశాంత్, ఆనంద్‌రెడ్డి,కొడంగల్ నయ్యూం,ఆసీఫ్‌ఖాన్, గోవర్ధన్‌రెడ్డి, శివరాజ్,వీరణ్ణ, సంజీవ్‌రెడ్డి,రాంచంద్రారెడ్డి,రాజేష్‌రెడ్డి సింగర్ నర్సింహ,బాల్‌రాజ్,మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్,తార్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.

### పరిగి మండలంలో

**పరిగి నవంబర్30,ప్రభాతవార్త :** కాంగ్రెస్ అధ్యక్షుడు పిలుపు మేరకు పోడు భూముల సమస్యలను పరిష్కరించాలని పరిగిలో బస్టాండ్ ముందు సుమారు మూడు గంటల పాటు ధర్నా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి హాజరై మాట్లాడుతూ..రైతుల సమస్యలపై కాంగ్రెస్ ఎల్లప్పుడు పోరాడుతుందని రాష్ట్ర,కేంద్రా ప్రభుత్వాలు రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనిచో కాంగ్రెస్ పార్టీ సమస్యలను పరిష్కరించాలని లేకుండా ధర్నాను ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు లాల్ కృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి అనుమంతు,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భూమన్న పరశురాంరెడ్డి,ఆంజనేయులు ,భీమ్ రెడ్డి,పాల్గొన్నారు.

# అభివృద్ధి,సంక్షేమ పథకాలు అందించడమే లక్ష్యం

**-సీసీ రోడ్ల శంకుస్థాపనలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి**

**కొడంగల్,నవంబర్ 30ప్రభాతవార్త**

అభివృద్ధి,సంక్షేమ పథకాలను అందించడమే తన ప్రధాన లక్ష్యమని,అందులో భాగంగానే కొడంగల్ నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి సీఎం కేసీఆర్,మంత్రి కేటీఆర్ ప్రోత్సహంతో పుష్కలంగా నిధులు మంజూరీ చేయడం జరిగిందని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.బుధవారం కొడంగల్ మున్సిపల్ పరిధిలోని జులైవాడ,బాకారం వీధి,వడ్డర్‌గల్లీ కాలనీల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.అలాగే సామూహిక మరుగుదొడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.అనంతరం కలాల్‌వాడీ,శేరి గల్లీ నుంచి బాకారం గల్లీ వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.వారం రోజుల్లో సీసీ రోడ్ల పనులు పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ఓ పక్క సంక్షేమ పథకాలు మరోపక్క అభివృద్ధి పనులు అందిస్తు ప్రభుత్వం పాలన కొనసాగిస్తున్నదని చెప్పుకొచ్చారు.గతంలో 10 ఏళ్ళ పదవి కాలంలో ఎమ్మెల్యేగా కొనసాగిన రేవంత్‌రెడ్డి ఈ ప్రాంత అభివృద్ధిని పట్టించుకోలేదని,అలాంటిది ప్రస్తుతం తాను కొడంగల్,కోస్గీ మున్సిపాలిటీలతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో అభివృద్ధి పనులు యుద్ద ప్రాతిపదికన కొనసాగుతున్నట్లు తెలిపారు.కొడంగల్,కోస్గీ మున్సిపాలిటీల అభివృద్ధికి గతంలో రూ.10 కోట్లు చొప్పున మంజూరీతో పనులు చేపట్టగా అదనంగా మరో రూ.15కోట్ల మంజూరీతో అభివృద్ధి పనులు చేపడుతు కొడంగల్ మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు.ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చెర్మేన్ జగదీశ్వర్‌రెడ్డి,వైస్ చెర్మేన్ ఉషారాజేందర్,మున్సిపల్ కమీషనర్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డితో పాటు మున్సిపల్ కౌన్సిలర్‌లు,టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



కలాల్‌వాడీలో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి

**కాం గ్రెస్ పార్టీ మునిగిపోయే నావలాంటిది: ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి**

కాంగ్రెస్ పార్టీ మునిగిపోయే నావలాంటిదని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు.బుధవారం మండలంలోని హస్నాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ నుంచి టీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా ఆయన మాట్లాడారు.రేవంత్‌రెడ్డి టీపీసీసీ అద్యక్షుడు అయ్యాక కాంగ్రెస్ పార్టీ ఖాళీ అయి య్యందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీలో గ్రూపు తగాదాలతో సతమతమవుతు ఒకరి కాళ్ళు మరొకరు పట్టిలాగుతున్నారని విమర్శించారు.టీఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలోను అందడం లేదన్నారు. డిసెంబర్ నెలలో రైతుబంధు అందించడం జరుగుతుందని,నిరుపేదలకు డబుల్‌బెడ్ రూం ఇళ్ళకు రూ.3లక్షలు అందించడం జరుగుతుందన్నారు.

## 33 రూపాయలకే మూడు పూటల భోజనం వస్తుందా ?

**- బిజెపి రాష్ట్ర నాయకుడు శ్రీవర్ధన్‌రెడ్డి**



హాస్టళ్లల్లో వంటలను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు.

**షాద్‌నగర్, నవంబర్ 30, (ప్రభాతవార్త) :** తెలంగాణ బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు బీజేపీ రంగారెడ్డి జిల్లా ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షుడు ఎంకనోళ్ల వెంకటేష్ ఆధ్వర్యంలో బుధవారం షాద్‌నగర్ పట్టణంలోని సమీకృత ఎస్సీ హాస్టల్‌ను బీజేపీ నాయకులు నియోజకవర్గ ఇంచార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి, సీనియర్ నాయకుడు అందెబాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డిలు బీజేపీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా హాస్టల్‌లో నెలకొన్న సమస్యలను పరిశీలించి, ప్రభుత్వం అందజేస్తున్న మౌళిక సదుపాయాల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులకు వడ్డించే వంటకాలను పరిశీలించారు. అనంతరం బీజేపీ రాష్ట్ర నాయకుడు శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఎస్సీ హాస్టళ్లలో మౌళిక సదుపాయలు కల్పించడంలో, పరిసరాల పరిశుభ్రతలో, పౌష్టికాహారం అందించడంలో పూర్తిగా విఫలమైందని, విద్యార్థుల చదువుల అమగ్యగోచరంగా మారిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక్కో విద్యార్థిపై ఖర్చుపెడుతున్న 33 రూపాయలు ఈ రోజుల్లో ఏం సరిపోతుంది అని ఆయన ప్రశ్నించారు. కనీసం ఒక విద్యార్థి పైన నెలకు 2500 రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కేజీ నుంచి పీజీ వరకు నిర్బంధ విద్య అమలు చేయకపోగా, పేద విద్యార్థుల చదువుకునే ఈ హాస్టల్లో వారికి కనీస సౌకర్యాలు కల్పించి పేద విద్యార్థులు చదువుకునేందుకు ప్రోత్సహించాల్సింది పోయి, వారు చదువుకుంటే ఎక్కడ బాగుపడుతారో అనే దురుద్దేశ్యమే మెండుగా కనిపిస్తున్నాయని, అదేవిధంగా మరో సీనియర్ నాయకుడు అందె బాబయ్య మాట్లాడుతూ... పేద పిల్లలకు అందించాల్సిన పౌష్టికాహారం ఏమాత్రం బాగులేవని, పప్పు, కూర మొత్తం నీళ్ల మాదిరి ఉందని, పిల్లలకు చలికాలం అందించాల్సిన వసతులు బాగాలేవని రాత్రిపూట దోమలతో పిల్లలు బాధపడు తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఎస్సీ హాస్టళ్లను ఒక హాస్టళ్ల లెక్క కాకుండా పేద పిల్లలు తమ సొంత ఇంట్లో ఉంటున్న అనుభూతిని ఇవ్వాలని అన్నారు. పేద విద్యార్థుల జీవితాలతో చలగాటం ఆడుతున్న కేసీఆర్ మొండి వైఖరిని ప్రజల్లోకి తీసుకెళ్లి తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ పార్టీని అధికారంలోకి తెస్తామని పేద ప్రజల జీవితాలు వారి పిల్లల చదువుల అభివృద్ధికి కావాల్సిన కార్యక్రమాలు చేపట్టి పేద పిల్లలను చదువుకు దగ్గర చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు విఠ్యాల నర్సింలు, పట్టణ అధ్యక్షుడు మఠం ఋషికేష్, ఫరూక్‌నగర్ మండల అధ్యక్షుడు దొడల వెంకటేష్, యువమోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ప్యాట ఆశోక్ తదితరులు పాల్గొన్నారు.

## యువత భాగస్వామ్యంతో మండలంలో టిఆర్ఎస్ పటిష్టతకు కృషి : ప్రవీణ్ కుమార్

**యాలాల నవంబరు 30,ప్రభాతవార్త:** స్థానిక ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఆద్వర్యంలో యాలాల మండలంలో టిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు శాయవక్తులా కృషి చేస్తున్నట్లు దేవనూర్ గ్రామ సర్పంచు ఆకుల శివకుమార్,టిఆర్ఎస్ మండల పార్టీ యూత్ వింగ్ అధ్యక్షులు ప్రవీణ్‌కుమార్ పేర్కొన్నారు.సర్పంచు, యూత్ వింగ్ అధ్యక్షుల ఆద్వర్యంలో బుదవారం గ్రామంలో ప్రజా బంధు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగ సర్పంచు,యూత్ అధ్యక్షులుమాట్లాడుతూ యువత టిఆర్ఎస్ వైపు చూస్తోందని,ఈ క్రమంలో యువతను పార్టీలో భాగస్వాములుగా చేస్తూ పార్టీని పటిష్టం చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి అభ్యర్థన మేరకు తాండూరు నియోజకవర్గ అభివృద్ధికి సుమారు 132.50 కోట్ల ప్రత్యేక నిధులు రాబట్టారని తెలిపారు.యాలాల మండలాభివృద్ధికి రూ. 19 కోట్లు విడుదల చేయడం హర్షనీయమన్నారు.ఈ నిధులతో ప్రతి గ్రామంలో కనీస,మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతోందని వారు తెలిపారు.రానున్న ఆరు మాసాల్లో మండలంలోని గ్రామాల రూపురేఖలు మారుతాయని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.మండలానికి భారిగా నిధులు రాబట్టడంలోకృషి చేసిన ఎమ్మెల్యేకు,అడిగిన వెంటనే నిధులు విడుదల చేసిన సిఎంకు యాలాల మండల ప్రజానికం తరుపున వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.గ్రామ గ్రామాన యువతను పార్టీలో చేర్పించి పార్టీని మరింత పటిష్టం చేసేందకు కార్యాచరణ సిద్దం చేస్తున్నట్లు ప్రవీణ్ కుమార్ తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచు ఎల్లప్ప,యూత్ ప్రధాన కార్యదర్శి మెట్లి క్రిష్ణ,నాయకులు వెంకటయ్య,వార్డు సభ్యులు,గ్రామస్తులు పాల్గొన్నారు.



దేవనూర్‌లో మాట్లాడుతున్న సర్పంచు శివకుమార్,యూత్ అధ్యక్షులు ప్రవీణ

## తుంకిమెట్లలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



కొనుగోలు కేంద్రంను ప్రారంభిస్తున్న నాయకులు

**బొంరాస్‌పేట్,నవంబర్30,ప్రభాతవార్త :** రైతులు పండించి వరి ధాన్యంకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రంలోనే మద్దతు ధర లభిస్తుందని,దళారులను నమ్మిమోసపోవద్దని హేమీబాయి,మహేందర్‌రెడ్డి,విష్ణువర్ధన్‌రెడ్డి,టీటీ రామునాయక్,కోట్ల యాదగిరి అన్నారు.బొంరాస్‌పేట్ మండల పరిధిలోని తుంకిమెట్ల గ్రామంలో బుధవారం నాడు వరి ధాన్యం కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యంను ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు అండగా నిలుస్తుందన్నారు.ఏ గ్రేడ్ ధాన్యం 2060 రూ,,లు,బి గ్రేడ్ ధాన్యంకు 2040 రూ,,లు మద్దతు ధర ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాల ద్వార రైతులకు అందిస్తుందన్నారు.కొనుగోలు కేంద్రంకు రైతులు ధాన్యంను తీసుకువచేటప్పుడు సరైన తేమశాతం ఉండేవిధంగా చూసుకోవాలని, రైతులు ఎవ్వరు కూడా దళారులను నమ్మిమోసపోవద్దన్నారు.దేశంలోనే ఎక్కడలేని విధంగా తెలంగాణలో రైతన్నకు అండగా సీఎం కెసీఆర్ నిలుస్తున్నరని అన్నారు.రైతుల కోసం ఉచిత విద్యుత్,రైతుబంధు,రైతుభీమా వంటి పథకాలను అమలు చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పరిగి డిసిఎంఎస్ మేనేజర్ వెంకట్ రామ్‌రెడ్డి,వెంకటయ్య,ఎఈఓ,మోనాచారి,ఐకేపి సిబ్బంది,బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్డు పనులు ప్రారంభించిన నాయకులు



సిసి రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు.

**బొంరాస్‌పేట్,నవంబర్30,ప్రభాతవార్త :** బొంరాస్‌పేట్ మండల కేంద్రంలో నూతన సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందని ఎంపిటీసి శ్రావణ్ గౌడ్ అన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ నిధులతో గ్రామంలోని 4వ వార్డుమెంబర్ మంగళి శ్రీనివాస్ అధ్వర్యంలో కోత్తగా సిసి రోడ్డు పనులను ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ జయమ్మ,కోఅప్షన్ మెంబర్ ఖాజ మైనుద్దీన్,ఉపసర్పంచ్ అంజి,బిసి సెల్ అధ్యక్షులు రవిగౌడ్,యుత్ మండల అధ్యక్షులు మహేందర్, జగన్, పంచాయతీ కార్యదర్శి వెంకటయ్య,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## రక్తదానం చేసి..ప్రాణ దాతలు కావాలి

**-బీసీ కమిషన్ సభ్యులు ఎన్.శుభప్రద్‌పటేల్**




రక్త దాన శిభిరంలో మాట్లాడుతున్న బీసీ కమీషన్ సభ్యులు శుభప్రద్‌పటేల్

**వికారాబాద్, నవంబర్ 30, ప్రభాతవార్త:** రక్తదానం చేసి ఇతరుల పాలిట ప్రాణదాతలు కావాలని బీసీ కమిషన్ సభ్యులు ఎన్.శుభప్రద్‌పటేల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని క్లబ్ ఫంక్షన్ హాల్లో ది లైట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరం డాక్టర్ టి.ఆనంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్యతిథిగా హాజరై ప్రసంగించారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం అందక అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రక్త దాన శిభిరాలు నిర్వహించినప్పుడు యువత ముందుకు వచ్చి రక్తదానం చేయాలని సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల మాట్లాడుతూ, సరైన సమయంలో రక్తం లభించక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నారని, రక్తం దానం చేసినట్లైతే వేరొకరి ప్రాణాలు కాపాడిన వారం అవుతామని అన్నారు. డాక్టర్ టి.ఆనంద్ మాట్లాడుతూ, శరీరంలోని ఏ అవయం పని చేయాలని సరిపడా రక్తం శరీరంలో ఉండాలని అన్నారు. ఏదైన ప్రమాదాలు జరిగినప్పుడు రక్తం అవసరం ఏమిటో బాధిత కుటుంబ సభ్యులకు అవగతం అవుతుందన్నారు. ఆరోగ్య వంతమైన వ్యక్తం ప్రతి 3 నెలలకు ఒకసారి రక్తం దానం చేయవచ్చని తెలిపారు. రక్త దానం విషయంలో ఎలాంటి ఆపోహలకు తావివ్వరాదని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రైతులు పీఎం కిసాన్ ఈకేవైసీ చేసుకోవాలి

**-ఏడీఏ శంకర్‌రాథోడ్**

**దౌల్తాబాద్,నవంబర్ 30,ప్రభాతవార్త:** దౌల్తాబాద్ మండలం సుల్తాన్‌పూర్ గ్రామంలో బుధవారంరోజు ఏడీఏ శంకర్ రాథోడ్ రైతులతో మాట్లాడుతూ రైతులు పీఎం కిసాన్ ఈకేవైసీ చేసుకోవాలన్నారు.పీఎం కిసాన్ అమౌంట్ రానివాల్లు తమ యొక్క ఆధార్ కార్డులకు మొబైల్ నంబర్‌ను లింక్ చేసుకోవాలని అలాగే బ్యాంక్ అకౌంట్‌కు ఆధార్‌కార్డ్‌ని లింక్ చేస్తే డబ్బులు పడతాయని ఈకేవైసీ చేసుకొని రైతులు డిసెంబర్ 15వ తేదీలోపు రైతులందరూ ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని అన్నారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుడ్డప్ప,క్లస్టర్ ఏఈఓ నిఖిల్ కుమార్, రైతులు జగతిఅశోక్,కృష్ణయ్య, కాశప్ప,బాలు,బాలకిష్టప్ప,హన్మంతు,రాములు తదితరులు పాల్గొన్నారు.



రైతులతో మాట్లాడుతున్న ఏడీఏ శంకర్‌రాథోడ్